# ఉపాధ్యాయులకు స్పోకెన్ ఇంగ్లీష్ అవసరం

ఆన్లైన్ తరగతులను సద్వినియోగం చేసుకోవాలి

విద్యార్థుల ఉన్నతికి ఉపాధ్యాయులు సహకరించాలి

2

జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్




మనం
మహబూబ్‌నగర్
నాగర్ కర్నూల్, జోగులాంబ గద్వాల, నారాయణ పేట, వనపర్తి
శుక్రవారం | 16 | అక్టోబర్ | 2026 | పేజీలు 15 | www.manamepaper.com




# దళిత ద్రోహిగా చరిత్రలో మిగిలిపోతారు

## మంగంపల్లిలో దళితుడికి అవమానం జరగడానికి కారణం ముమ్మాటికి ఎమ్మెల్యే మేఘారెడ్డే!

ఎమ్మెల్యే స్వగ్రామం మంగంపల్లిలో దళితులకు జరిగిన అవమానం అత్యంత దారుణమని, దళిత బిడ్డల ఆవేదనను పట్టించుకోని ఎమ్మెల్యే మేఘారెడ్డి తీరు దళిత ద్రోహిగా చరిత్రలో మిగిలిపోతుందని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. దళితులు అంటే ఓట్లు వేసే యంత్రాలు కాదు, వారు ఈ గడ్డకు మూలవాసులు, వారికి గుడిలోకి ప్రవేశం లేదనడం రాజ్యాంగాన్ని అవమానించడమేనని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

### మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

వనపర్తి అక్టోబర్ 16 (మనం ప్రతినిధి) : దశాబ్దాలుగా మంగంపల్లిలో దళితులను గుడిలోకి రానివ్వకుండా మీ మేనమామ వివక్ష చూపిస్తుంటే ఎమ్మెల్యేగా మీరు ప్రశ్నించాల్సింది పోయి మౌనంగా ఉండటం ఏమిటని ప్రశ్నించారు. 25 మంది దళిత బిడ్డలతో

- మిగతా 2లో..

# శ్రీగౌరీ నీ పూజ ఉయ్యాలో..

## తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ

### జిల్లా సంక్షేమ అధికారిణి సుధారాణి

తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవానికి, ప్రకృతిపై వారికున్న ఆరాధనా భావానికి బతుకమ్మ పండుగ ప్రతీకగా నిలుస్తుందని జిల్లా సంక్షేమ శాఖ అధికారిణి సుధారాణి అన్నారు. వనపర్తి జిల్లా ఐడీఓసీ ప్రాంగణంలో మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురువారం బతుకమ్మ సంబరాలను నిర్వహించి బతుకమ్మకు ప్రత్యేక పూజలు చేశారు.

– వనపర్తి, అక్టోబర్ *16* (మనం ప్రతినిధి) :

వనపర్తి 15లో..



# ప్రాజెక్టు పేరుతో రైతులను మోసం చేసిన బీఆర్ఎస్



ఉమ్మడి గోపాల పేట అక్టోబర్15, ( మనం న్యూస్) : ప్రాజెక్టుల నిర్మాణం కోసం భూములిచ్చిన రైతులకు న్యాయం చేయకుండా, అధికారంలో ఉన్నప్పుడు ఒకలా–అధికారం కోల్పోయిన తర్వాత మరోలా మాట్లాడటం బీఆర్ఎస్ నాయకుల నీచ రాజకీయాలకు నిదర్శనమని వనపర్తి ఎమ్మెల్యే తూడి

- మిగతా 2లో..

ఇందిరమ్మ రాజ్యమే ప్రజలకు శ్రీరామరక్ష

ఏదుల రైతులకు రూ.25 లక్షలు ఎందుకు ఇవ్వలేదో సమాధానం చెప్పాలి.

గద్దె ఎక్కితే ఒక మాట.. గద్దె దిగాక మరో మాట.. ఇదే బీఆర్ఎస్ నాయకుల తీరు

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఏదుల అభివృద్ధి

కాంగ్రెస్ హయాంలోనే ప్రభుత్వకార్యాలయాలు, విద్యాసంస్థల ఏర్పాటు.

సుడిగాలిపర్యటన చేసిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

# ప్రాజెక్టు పేరుతో రైతులను మోసం చేసిన బీఆర్ఎస్

మొదటి పేజీ తరువాయి



మేఘారెడ్డి విమర్శించారు. గురువారం వనపర్తి జిల్లా ఉమ్మడి గోపాలపేట మండలాలలో వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి పలు కార్యక్రమాలకు సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. ఏదుల ప్రాజెక్టు కోసం సుమారు 2,500 ఎకరాల భూములను సమకూర్చిన రైతులకు న్యాయం చేయాల్సిన బాధ్యత గత పాలకులపై ఉందని, భూములు ఇచ్చిన రైతులకు రూ.25 లక్షలు చెల్లించకుండా ఇప్పుడు బుద్ధారం గ్రామంలో ధర్నాలు చేస్తూ నీతులు చెప్పడం సిగ్గుచేటు అన్నారు. గతంలో ఇచ్చిన హామీలు, రైతులకు చేసిన చెల్లింపులపై బీఆర్ఎస్ నాయకులు ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజలను మభ్యపెట్టి రాజకీయాలు చేయడం మానుకోవాలన్నారు. గత పాలకులు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా, రైతుల సమస్యలను పరిష్కరించకుండా ఇప్పుడు ప్రజల పక్షాన ఉన్నట్లు మాట్లాడటం విడ్డూరంగా ఉంది అన్నారు. ఏదుల గ్రామ రైతులకు రూ.25 లక్షలు ఎందుకు చెల్లించలేదో బుద్ధారం ధర్నాలో పాల్గొంటున్న నాయకులను గ్రామానికి వచ్చినప్పుడు ప్రజలు నిలదీయాలని సూచించారు. ప్రజలు నాయకుల మాటలను మాత్రమే కాకుండా, గతంలో అధికారంలో ఉన్నప్పుడు వారు చేసిన పనులను కూడా పరిశీలించాలని కోరారు. మాయమాటలకు మోసపోకుండా, గ్రామాల అభివృద్ధి, రైతుల సంక్షేమం, విద్య, వైద్యం వంటి అంశాలకు ప్రాధాన్యతనిచ్చే పాలనకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఏదుల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం అన్నారు. గత ప్రభుత్వ పాలనలో కాంట్రాక్టర్లతో కుమ్మక్కై, కమీషన్లకు ప్రాధాన్యమిచ్చి గ్రామాభివృద్ధిని నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏదులలో ఎమ్మార్వో కార్యాలయ నూతన భవన నిర్మాణం, ఎంపీడీవో కార్యాలయ నిర్మాణం సహా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని తెలిపారు. ఏదుల మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని చెప్పారు. మండల ప్రజలకు ప్రభుత్వ సేవలు అందుబాటులో ఉండేలా అవసరమైన కార్యాలయాలను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మండలానికి కేజీబీవీ, ఎస్సీ హాస్టల్, బీసీ హాస్టల్, జూనియర్ కళాశాలతో పాటు వ్యవసాయ శాఖ కార్యాలయం ఏర్పాటు చేయించేందుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు. ప్రజలకు విద్య, వైద్యం, వ్యవసాయ సేవలు మరింత చేరువ కావాలన్నదే తన లక్ష్యమని చెప్పారు. ఏదుల గ్రామ పరిధిలోని సుమారు 400 ఎకరాలతో పాటు అనంతపురం గ్రామానికి చెందిన సాగుభూములకు కూడా నీరందించేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు.రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని అవసరమైతే మినీ లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించి, సాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. రైతుల సంక్షేమం, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఏదులలో 10 వేల మెట్రిక్ టన్నుల గోదాము, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని భద్రపరచడానికి గోదాములు ఎంతో ఉపయోగపడతాయని, పంట నిల్వ సదుపాయాలు పెరగడం వల్ల రైతులకు ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలను బలోపేతం చేయడం కూడా ప్రభుత్వ ప్రాధాన్యతల్లో ఒకటని పేర్కొన్నారు. మండల కేంద్రానికి త్వరలో అంబులెన్స్ ఏర్పాటు చేయించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

స్థానికంగా ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించి ప్రజలకు వైద్య సేవలు అందించిన ఆసుపత్రి యాజమాన్యానికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా రేవల్లి మండలం కుంకలపల్లి బండరావి పాకుల గ్రామాల్లో 5000 మెట్రిక్ టన్నుల రైతు గోదాములను ప్రారంభించారు.

అంతేకాకుండా బండరావిపాకులలో ఆలయానికి, పాఠశాల ప్రహరీ గోడకు శంకుస్థాపన చేశారు. భూములు కోల్పోయిన రైతులకు ఇంకా పరిహారం అందని అర్హులైన రైతులకు సంబంధించి రూ.12.50 లక్షల మొత్తాన్ని త్వరగా అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు కావలసిన అన్ని సౌకర్యాలు మౌలిక వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు. రూ. 15 కోట్లతో పీజీ కళాశాల నిర్మాణానికి భూమి పూజ.... వనపర్తి పట్టణం నర్సింగాయపల్లి శివారులో రూ. 15 కోట్ల నిధులతో బాలుర బాలికల వసతి గృహాల నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే మెగా రెడ్డి భూమి పూజ చేశారు. పనులను వేగవంతంగా చేసి వచ్చే విద్యా సంవత్సరం నాటికి వసతి గృహాలను అందుబాటులోకి తీసుకురావాలని ఎమ్మెల్యే గారు సంబంధిత అధికారులకు గుత్తేదారులకు సూచించారు.

ఈ కార్యక్రమాల్లో వనపర్తి మున్సిపల్ చైర్మన్ మాధవి రాచీ రమేష్, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, జిల్లా జర్నల్ సెక్రెటరీ బ్రహ్మంచారి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు వాకిటి ఆదిత్య, పీజీ కళాశాల వీసీ, పట్టణ కౌన్సిలర్లు ఆర్డీవో సుబ్రహ్మణ్యం, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి భాస్కర్ నాయక్, ఉమ్మడి మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎక్కే వెంకటేష్, వైస్ చైర్మన్ సత్యశీలారెడ్డి, ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకుడు కొంకి వెంకటేష్, పార్టీ జిల్లా కార్యదర్శి వాడల పర్వతాలు, సింగిల్ విండో చైర్మన్ రఘు యాదవ్, మండల తహసీల్దార్, ఎంపీడీవో, వివిధ శాఖల అధికారులు, గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.





# దళిత ద్రోహిగా చరిత్రలో మిగిలిపోతారు

మొదటి పేజీ తరువాయి

కలిసి ఓ యువకుడు ధైర్యం చేసి మీ ఇంటి గడప తొక్కి వినతిపత్రం ఇస్తే కనీస మానవత్వంతో కూడా స్పందించలేదని, వారిని బయట నిలబెట్టి మీరు భూమిపూజలు, భోజనాలు చేసి వెళ్లడం దళితులను అవమానించడం కాదా అని నిలదీశారు. తనను ఆశ్రయించినా న్యాయం జరగక ఓ దళిత బిడ్డ గుడిలోకి వెళితే “గుడినే కూల్చేస్తాం, ఊరి కట్టుబాట్లు తెలియవా” అంటూ బెదిరించడం అమానవీయమని, ఇది మనువాద అహంకారానికి నిదర్శనమని ధ్వజమెత్తారు. ఇలాంటి మాటలు అన్న మేనమామను నిలదీయకపోగా, మీడియా ముందు తెలియనట్లు నటిస్తూ “వాళ్లపై కేసు పెడతాం” అనడం దొంగ నాటకమని విమర్శించారు. దళిత బిడ్డలు అడుగుతున్నది అధికారం కాదు, ఆత్మగౌరవం, గుడిలోకి వెళ్లే హక్కు రాజ్యాంగం ఇచ్చిందని, ఆ హక్కును కాలరాయడం కుదరదని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే వెంటనే తన మేనమామపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయించాలని, బాధిత దళిత కుటుంబానికి అండగా నిలబడి ముక్కు నేలకు రాసి బహిరంగ క్షమాపణ చెప్పాలని, లేకపోతే దళితుల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ మేరకు తన ప్రకటనను పార్టీ ప్రతినిధులు గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, నందిమల్ల అశోక్, గంధం పరంజ్యోతి, సూర్యవంశం గిరి, సయ్యద్ జమీల్ ద్వారా జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం పంపించారు.

# ఉపాధ్యాయులకు స్పోకెన్ ఇంగ్లీష్ అవసరం

ఉమ్మడి మహబూబ్ నగర్ అక్టోబర్ 15 (మనం బ్యూరో) : విద్యార్థులకు అత్యుత్తమ బోధన చేసేందుకు ఉపాధ్యాయులకు స్పోకెన్ ఇంగ్లీష్ నైపుణ్యాలు అవసరమని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో బెస్ట్ ఆన్లైన్ ఇంగ్లీష్ లెర్నింగ్ ఇన్స్టిట్యూట్ కు చెందిన స్పీకర్ రామేశ్వర్ గౌడ్ కొద్ది రోజులుగా జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులకు ఆన్లైన్లో స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులు నిర్వహిస్తుండగా, గురువారం ఐడిఓసి సమావేశపు మందిరంలో ఒకరోజు ప్రత్యక్ష శిక్షణ కార్యక్రమం నిర్వహించగా జిల్లా కలెక్టర్ పాల్గొని ప్రసంగించారు. అన్ని సబ్జెక్టుల, ఎస్జీటీ ఉపాధ్యాయులకు స్పోకెన్ ఇంగ్లీష్ నైపుణ్యాలు మెరుగుపరచాలనే ఉద్దేశంతో ఆన్లైన్ తరగతులను నిర్వహిస్తున్నామని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం విద్యావ్యవస్థలపై అధ్యయనానికి ప్రతి ఏటా కొంతమంది ఉపాధ్యాయులను విదేశాలకు పంపుతున్నందున డాక్యుమెంటేషన్, డ్రాఫ్ట్ నైపుణ్యాలు పెంపొందించుకునేందుకు కూడా ఈ శిక్షణ కార్యక్రమం దోహదపడుతుందన్నారు. ఆంగ్ల భాష నైపుణ్యాలను పెంపొందించుకొని విద్యార్థుల ఉన్నతికి ఉపాధ్యాయులు సహకరించాలని కోరారు. విద్యార్థులు భవిష్యత్తులో పలు పోటీ పరీక్షల్లో రాణించేందుకు, కమ్యూనికేషన్ స్కిల్స్ మెరుగుపరచుకునేందుకు స్పోకెన్ ఇంగ్లీష్ ఉపకరిస్తుందన్నారు. వివిధ సబ్జెక్టుల పాఠ్యాంశాలే కాకుండా సాంకేతికతకు సంబంధించి ఎవరైనా సరే ఉపాధ్యాయులు ఇన్నోవేటివ్ గా ఆలోచించి సృజనాత్మక రచనలు చేస్తే బెస్ట్ ప్రాక్టీసెస్ గా గుర్తించి మంత్లీ మ్యాగజైన్ మాదిరి ముద్రించి అన్ని పాఠశాలల విద్యార్థులు సద్వినియోగం చేసుకునేందుకు జిల్లా అధికార యంత్రాంగం తరపున కృషి చేయడం జరుగుతుందన్నారు. అనంతరం తక్కశిల జడ్పిహెచ్ఎస్ లో ఉపాధ్యాయురాలిగా విధులు నిర్వహిస్తున్న సుమంగళ రచించిన ‘ఫ్రమ్ జీరో టు హీరో మాథ్స్ మేడ్ ఈజీ’ పుస్తకాలను కలెక్టర్ ఇతర అధికారులతో కలిసి విడుదల చేశారు. స్పీకర్ రామేశ్వర్ గౌడ్ ను ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సన్మానించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారి కర్రెప్ప, తదితరులు పాల్గొన్నారు.



# ఎల్‌నినో ప్రభావంతో నీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు

**వేసవి తాగునీటి అవసరాలపై ప్రత్యేక దృష్టి సారించాలి**

**అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి: కలెక్టర్ ప్రియాంక**



నారాయణపేట, అక్టోబర్ 15(మనం న్యూస్): ఎల్‌నినో ప్రభావంతో జిల్లాలో భూగర్భ జలమట్టాలు తగ్గి నీటి ఎద్దడి తలెత్తే అవకాశాలున్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆదేశించారు. వేసవిలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ఇప్పటి నుంచే ముందస్తు కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. నీటి లభ్యత, భూగర్భ జలమట్టాలు, తాగునీటి సరఫరా పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని స్పష్టం చేశారు. గురువారం జిల్లా కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో విద్యుత్, వ్యవసాయ, నీటిపారుదల, మిషన్ భగీరథ, భూగర్భ జల వనరులు, పశుసంవర్ధక శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. అక్టోబర్ నెలలోనే జిల్లాలోని పలు ప్రాంతాల్లో బోర్లు ఎండిపోతున్నట్లు క్షేత్రస్థాయి నుంచి సమాచారం అందుతోందని తెలిపారు. గతంలో అనేక సంవత్సరాలుగా నీటిని అందించిన బోర్లు సైతం ప్రస్తుతం ఎండిపోతుండటం ఆందోళన కలిగిస్తోందన్నారు. వేసవి నాటికి పరిస్థితి మరింత తీవ్రం కాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

**సమస్యాత్మక గ్రామాలు, తండాలను గుర్తించాలి**

వేసవిలో ప్రజలకు తాగునీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో ప్రస్తుతం అందుబాటులో ఉన్న నీటి వనరులు, వాటి సామర్థ్యం, నీటి సరఫరా పరిస్థితులను సమీక్షించి నీటి సమస్యలు ఎదురయ్యే గ్రామాలు, తండాలను ముందుగానే గుర్తించాలని ఆదేశించారు. అవసరమైన చోట ప్రత్యామ్నాయ నీటి వనరులను సిద్ధం చేసుకోవడంతో పాటు, పనులకు అవసరమైన నిధుల అంచనాలు రూపొందించి వాటి సమీకరణకు చర్యలు తీసుకోవాలని తెలిపారు.

గ్రామీణ ప్రాంతాల్లో నీటి సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి పరిష్కరించేందుకు పంచాయతీ కార్యదర్శులు, సంబంధిత శాఖల సిబ్బంది క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. తాగునీటి సరఫరాలో సమస్యలు తలెత్తిన వెంటనే సంబంధిత శాఖలు సమన్వయంతో స్పందించి పరిష్కరించాలని స్పష్టం చేశారు. భూగర్భ జలమట్టాలు తగ్గుతున్న నేపథ్యంలో బోర్లలో నీటి పునర్భరణ నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు. ఇప్పటికే మంజూరైన పనులను వేగవంతం చేసి లక్ష్యాలకు అనుగుణంగా పూర్తి చేయాలన్నారు. అవసరమైన సాంకేతిక సిబ్బందిని క్షేత్రస్థాయికి పంపించి పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని సూచించారు. నీటి నిల్వలు, భూగర్భ జలమట్టాలపై ఎప్పటికప్పుడు నివేదికలు సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

**విద్యుత్ సరఫరాలో అంతరాయాలు లేకుండా చర్యలు**

తాగునీటి సరఫరా, సాగునీటి అవసరాలకు విద్యుత్ సరఫరా కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. విద్యుత్ సరఫరాలో తలెత్తే సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేయాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. నీటిపారుదల శాఖ అధికారులు నీటి వనరులు, సాగునీటి లభ్యతను నిరంతరం పర్యవేక్షిస్తూ పరిస్థితులకు అనుగుణంగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశించారు.

**నీటి పొదుపుపై ప్రజలకు అవగాహన కల్పించాలి**

నీటి లభ్యత తగ్గుతున్న పరిస్థితుల్లో ప్రజలు తాగునీటిని పొదుపుగా వినియోగించేలా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. వాహనాల శుభ్రతకు తాగునీటిని వృథా చేయడం, కుళాయిలను తెరిచి ఉంచడం వంటి చర్యలను నివారించేలా ప్రజలకు సూచనలు చేయాలన్నారు. పత్రికలు, సామాజిక మాధ్యమాల ద్వారా నీటి సంరక్షణపై విస్తృత ప్రచారం నిర్వహించాలని జిల్లా పౌర సంబంధాల అధికారి రషీద్‌ను ఆదేశించారు. నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని వ్యవసాయ, ఉద్యానవన శాఖల అధికారులు రైతులకు తగిన సూచనలు చేయాలని పేర్కొన్నారు. తక్కువ నీటితో సాగు చేయగల పంటలపై అవగాహన కల్పించడంతో పాటు పంటల వైవిధ్యీకరణను ప్రోత్సహించాలని సూచించారు. రైతు వేదికలు, రైతు సదస్సుల ద్వారా నీటి పొదుపు, సాగు ప్రణాళికలపై రైతులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. వేసవిలో నీటి ఎద్దడిని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని, ముందస్తు కార్యాచరణ ప్రణాళికల అమలుపై నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని కలెక్టర్ ప్రియాంక స్పష్టం చేశారు.

ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ అధికారి సక్రియ నాయక్, ఉద్యానవన శాఖ అధికారి సాయిబాబా, విద్యుత్ శాఖ ఎస్ఈ నవీన్, నీటిపారుదల శాఖ డీఈఈ సాల్మన్, పశుసంవర్ధక శాఖ అధికారి జగదీశ్వర్, గృహ నిర్మాణ శాఖ పీడీ శంకర్, మిషన్ భగీరథ డీఈఈ రంగారావు, భూగర్భ జల వనరుల శాఖ అధికారి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



# ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి

**ఉద్యోగ భద్రత, సమాన పనికి సమాన వేతనం కల్పించాలి**

**నారాయణపేటలో మూడో రోజుకు చేరిన నిరవధిక సమ్మె..**

**ఉద్యోగులకు బీజేపీ మద్దతు**




నారాయణపేట, అక్టోబర్ 15(మనం న్యూస్): జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయడంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని ఉద్యోగులు డిమాండ్ చేశారు. తెలంగాణ ఎన్‌హెచ్‌ఎం జేఏసీ ఆధ్వర్యంలో తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చేపట్టిన నిరవధిక సమ్మె గురువారంతో నారాయణపేట జిల్లాలో మూడో రోజుకు చేరుకుంది. జిల్లా కేంద్రంలోని వివేకానంద పార్కు వద్ద నిర్వహించిన నిరసన కార్యక్రమంలో జిల్లాలోని వివిధ విభాగాలకు చెందిన ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళా ఉద్యోగులు తమ డిమాండ్లను ముగ్గుల రూపంలో ప్రదర్శిస్తూ నిరసన తెలిపారు. వైద్యుల నుంచి కాంటింజెంట్ వర్కర్ల వరకు వివిధ విభాగాలకు చెందిన ఉద్యోగులు సమ్మెలో పాల్గొని ప్రభుత్వానికి తమ సమస్యలను తెలియజేశారు. దశాబ్దాలుగా ప్రజలకు వైద్య సేవలందిస్తున్న తమను ఎప్పుడు క్రమబద్ధీకరిస్తారని, సమాన పనికి సమాన వేతనం ఎప్పుడు అమలు చేస్తారని, ఉద్యోగులతో పాటు వారి కుటుంబాలకు ఆరోగ్య భద్రత ఎప్పుడు కల్పిస్తారని ప్రశ్నించారు. ప్రభుత్వాలు మారుతున్నా తమ జీవితాల్లో ఆశించిన మార్పు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజారోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ విధానాల్లో అభద్రత మధ్య విధులు నిర్వహించాల్సి వస్తోందని పేర్కొన్నారు. కోవిడ్–19 మహమ్మారి సమయంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజలకు సేవలందించిన తమకు తగిన గుర్తింపు, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ముఖ్యంగా మహిళా ఉద్యోగులకు 180 రోజుల వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు మంజూరు చేయాలని, ప్రతి సంవత్సరం 5 శాతం వార్షిక ఇంక్రిమెంట్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులతో పాటు వారి కుటుంబాలకు ఆరోగ్య భద్రత కల్పించాలని, తగిన వేతనాలు అందిస్తూ ఉద్యోగుల కుటుంబాల భవిష్యత్తుకు భరోసా కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.

**ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల సమ్మెకు బీజేపీ మద్దతు**

ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు చేపట్టిన నిరసనకు బీజేపీ జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజారోగ్య పరిరక్షణలో కీలకంగా పనిచేస్తున్న ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి, న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. ఉద్యోగులకు ఆరోగ్య భద్రతతో పాటు తగిన పదవీ విరమణ ప్రయోజనాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఇతర రాష్ట్రాల్లో ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులకు అమలవుతున్న విధానాలను అధ్యయనం చేసి, తెలంగాణలోనూ వారికి న్యాయం జరిగేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని సూచించారు. ఉద్యోగుల క్రమబద్ధీకరణపై సాధ్యాసాధ్యాలను పరిశీలించి, స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని డిమాండ్ చేశారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో ఉద్యోగులు తమ కుటుంబాలను పోషించుకునేందుకు తగిన వేతనాలు, ఉద్యోగ భద్రత ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల సమస్యలను పరిష్కరించి, వారికి న్యాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా ఎన్‌హెచ్‌ఎం నాయకులు బీజేపీ రాష్ట్ర నాయకుడు నాగురావు నామాజీకి వినతిపత్రం సమర్పించారు. యూనియన్ కోశాధికారి రాఘవేందర్, ఎన్‌హెచ్‌ఎం యూనియన్ సభ్యులు డాక్టర్ నరసింహారావు సగరి, మోనేష్ చారి, శ్రీలత, వెంకటరమణ, అనురాధ, తిరుపతి, కిరీటి, శ్వేతశ్రీ, విరోజ, చందన, పుష్ప, సరస్వతి, డీడీఎం స్నేహలత, డీపీఎం మమత పాల్గొన్నారు.

# జయమ్మ రిజర్వాయర్‌తో నారాయణపేట ప్రాంతానికి కొత్త వెలుగులు

**నాలుగు దశాబ్దాల పోరాటానికి ఫలితం..**

**సాగునీటితో సస్యశ్యామలం కానున్న పల్లెలు**

**భూములు కోల్పోయిన**

**ప్రతి రైతుకు న్యాయం చేస్తాం**

**దివంగత చిట్టెం నర్సిరెడ్డికి ప్రాజెక్టు అంకితం: కుంభం శివకుమార్ రెడ్డి**

నారాయణపేట, అక్టోబర్ 15(మనం న్యూస్): నారాయణపేట ప్రాంత రైతుల చిరకాల స్వప్నమైన జయమ్మ రిజర్వాయర్ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టడంతో ఈ ప్రాంతంలో సాగునీటి ఆశలు చిగురించాయి. మక్తల్-నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకంలో భాగంగా నారాయణపేట మండలం పెరపల్లి గ్రామంలోని జయమ్మ చెరువును రిజర్వాయర్‌గా అభివృద్ధి చేసేందుకు గురువారం భూమిపూజ నిర్వహించారు. జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షుడు కుంభం శివకుమార్ రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ శ్రీను, నీటిపారుదల శాఖ సూపరింటెండింగ్ ఇంజినీర్ సత్యనారాయణ రైతులతో కలిసి నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. అనంతరం గ్రామ సర్పంచ్ ఆంజనేయులు అధ్యక్షతన నిర్వహించిన బహిరంగ సభలో కుంభం శివకుమార్ రెడ్డి మాట్లాడుతూ.. జయమ్మ రిజర్వాయర్ ఈ ప్రాంత ప్రజల చిరకాల స్వప్నమని, ఎన్నో ఏళ్ల పోరాటం, రైతుల త్యాగాల ఫలితంగా నేడు నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయని పేర్కొన్నారు.

**నాలుగు దశాబ్దాల పోరాటానికి ఫలితం..**
**నారాయణపేట అభివృద్ధే లక్ష్యం**

జయమ్మ చెరువును రిజర్వాయర్‌గా మార్చేందుకు దశాబ్దాలుగా అనేక కష్టాలు, అవమానాలు, ఆటంకాలను ఎదుర్కొంటూ పోరాటం సాగించామని కుంభం శివకుమార్ రెడ్డి తెలిపారు. గతంలో ఈ ప్రాంత సాగునీటి సమస్యపై ఎన్నోసార్లు ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లామని, అభివృద్ధికి అవకాశం వచ్చినప్పుడు ఈ ప్రాంతానికి సాగునీటిని తీసుకొచ్చి అభివృద్ధి చేసి చూపిస్తామని ఇచ్చిన మాటకు అనుగుణంగా ముందుకు సాగుతున్నామని అన్నారు. రాజకీయాల్లో ఎన్నో ఒడిదుడుకులు ఎదురైనా వెనక్కి తగ్గకుండా ప్రజల సంక్షేమం, ప్రాంత అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నామని పేర్కొన్నారు.

జయమ్మ రిజర్వాయర్ నిర్మాణం పూర్తయితే ఈ ప్రాంతంలో సాగునీటి సమస్యకు పరిష్కారం లభించడంతో పాటు వ్యవసాయ రంగానికి ఎంతో మేలు జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



నీటి వసతి మెరుగుపడటం ద్వారా రైతులకు వ్యవసాయంపై భరోసా కలుగుతుందని, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతమవుతుందని తెలిపారు. ఈ ప్రాజెక్టు నిర్మాణంతో నారాయణపేట ప్రాంతం సస్యశ్యామలంగా మారాలన్నదే తమ ఆకాంక్ష అని స్పష్టం చేశారు. దివంగత నాయకుడు చిట్టెం నర్సిరెడ్డి ఆశయాలను స్మరించుకుంటూ, ఆయనకు ఈ ప్రాజెక్టును అంకితం చేస్తున్నట్లు కుంభం శివకుమార్ రెడ్డి భావోద్వేగంగా ప్రకటించారు. ఈ ప్రాంత అభివృద్ధి కోసం నర్సిరెడ్డి చేసిన కృషి చిరస్మరణీయమని, ఆయన ఆశయాల సాధనకు కృషి చేయడం తమ బాధ్యత అని పేర్కొన్నారు.

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో**
**పనులకు వేగం**

మక్తల్-నారాయణపేట-కొడంగల్ సాగునీటి ప్రాజెక్టు మంజూరు కావడంలో, నిర్మాణ పనులు వేగంగా ముందుకు సాగడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారం కీలకమని కుంభం శివకుమార్ రెడ్డి తెలిపారు. ప్రాజెక్టుకు సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వులు, నిధుల చెల్లింపులకు గ్రీన్ ఛానల్ విధానం, భూములు కోల్పోతున్న రైతులకు ఎకరాకు రూ.20 లక్షల పరిహారం పెంపు వంటి అంశాలను ప్రస్తావించారు. ఈ ప్రాంత ప్రజల తరపున ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రాజెక్టు నిర్మాణ సమయంలో ఎలాంటి సమస్యలు ఎదురైనా వాటిని పరిష్కరించుకుంటూ పనులను పూర్తి చేసేందుకు కృషి చేస్తామని వెల్లడించారు. సాగునీటి ప్రాజెక్టు ద్వారా రైతులకు దీర్ఘకాలిక ప్రయోజనం కలగాలంటే నిర్మాణ పనులు సకాలంలో పూర్తికావడం ముఖ్యమని పేర్కొన్నారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ పనులను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు.

**రైతుల త్యాగాలను మరువం.. పరిహారంలో**
**అన్యాయం జరగనివ్వం.**

జయమ్మ రిజర్వాయర్ నిర్మాణం కోసం భూములు అందిస్తున్న రైతుల త్యాగాలను ఎప్పటికీ మరవబోమని కుంభం శివకుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రాజెక్టు కోసం భూములు కోల్పోతున్న ప్రతి రైతుకు న్యాయం జరిగేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. రైతులు తమ భూములను అందించడం వల్లే ఈ ప్రాజెక్టు సాకారమవుతోందని, వారి సహకారాన్ని గౌరవించాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు.

భూముల పరిహారం విషయంలో ఏ ఒక్క రైతుకూ అన్యాయం జరగకూడదని పేర్కొంటూ, రైతుల పొలాల్లో ఉన్న బావులు, బోర్లు, చెట్లు, షెడ్లు తదితర ఆస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, నిబంధనల ప్రకారం అర్హమైన ప్రతి ఆస్తినీ నమోదు చేయాలని సంబంధిత అధికారులను కోరారు. భూసేకరణ ప్రక్రియలో రైతులకు ఎదురయ్యే సమస్యలను గుర్తించి, వాటిని పరిష్కరించేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. భూములు కోల్పోతున్న కుటుంబాలు తమ జీవనాధారాన్ని కోల్పోయి ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. పరిహారం అందించే ప్రక్రియలో పారదర్శకత పాటిస్తూ, అర్హులైన రైతులందరికీ న్యాయం జరిగేలా చూడాలని స్పష్టం చేశారు. రైతులు తనపై, ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డిపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని తెలిపారు.

**విద్య, వైద్య రంగాల అభివృద్ధికి ప్రాధాన్యం..**

నారాయణపేట ప్రాంత సమగ్ర అభివృద్ధి కోసం విద్య, వైద్య రంగాలకు ప్రాధాన్యం ఇస్తూ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని కుంభం శివకుమార్ రెడ్డి తెలిపారు. ఈ రంగాల్లో వందల కోట్ల రూపాయల అభివృద్ధి నిధులను తీసుకొచ్చి ప్రజలకు మెరుగైన సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. సాగునీటి ప్రాజెక్టులతో పాటు మౌలిక సదుపాయాల కల్పన, ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదల కూడా తమ లక్ష్యమని వెల్లడించారు. ప్రజల సంక్షేమం, రైతుల అభ్యున్నతి, ప్రాంత అభివృద్ధి కోసం తమ చివరి శ్వాస వరకు కట్టుబడి పనిచేస్తామని హామీ ఇచ్చారు. జయమ్మ రిజర్వాయర్ నిర్మాణం విజయవంతంగా పూర్తయి రైతులకు సాగునీటి భరోసా కల్పించాలని ఆకాంక్షించారు.

**రైతుల సహకారంతో**
**ప్రాజెక్టు విజయవంతం కావాలి..**

జయమ్మ రిజర్వాయర్ నిర్మాణానికి భూములు అందిస్తున్న రైతులకు, గ్రామ సర్పంచ్ ఆంజనేయులుకు, నీటిపారుదల, రెవెన్యూ శాఖల అధికారులకు, ప్రజాప్రతినిధులకు, కార్యక్రమ నిర్వహణకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కుంభం శివకుమార్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. రైతుల సహకారంతో నిర్మాణ పనులను విజయవంతంగా పూర్తి చేసి, ఈ ప్రాంతాన్ని సాగునీటి పరంగా అభివృద్ధి చెందిన ప్రాంతంగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాస్వామ్యంలో ఢిల్లీ పోలీసుల దుశ్చర్య దారుణం

**-NSUI జిల్లా అధ్యక్షుడు బి. శ్రీకాంత్**

వనపర్తి అక్టోబర్ 16 (మనం ప్రతినిధి) : ప్రజాస్వామ్యంలో శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులపై ఢిల్లీ పోలీసులు క్రూరంగా దాడి చేయడం అనైతికమని NSUI వనపర్తి జిల్లా అధ్యక్షుడు బి.శ్రీకాంత్ తీవ్రంగా ఖండించారు. ఢిల్లీ రాజీవ్ చౌక్ లో NSUI సహచరులతో కలిసి తాము నిరసన తెలుపుతున్న సమయంలో ఢిల్లీ మహిళా పోలీసు విచక్షణారహితంగా దాడి చేయడంతో పలువురికి తీవ్ర గాయాలయ్యాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఘటన జరిగి 24 గంటలు గడిచినా FIR నమోదు చేయకపోవడం పోలీసుల ఏకపక్ష వైఖరికి నిదర్శనమని మండిపడ్డారు. పోలీసుల దాడిని ఖండిస్తూ NSUI



జాతీయ అధ్యక్షుడు వినోద్ జాఖర్ ఆధ్వర్యంలో ఢిల్లీ కమిషనర్ కార్యాలయం వద్ద గురువారం ఆందోళన చేపట్టి FIR నమోదు చేయాలని డిమాండ్ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు యడవల్లి వెంకట్ స్వామితో పాటు పలు జిల్లాల అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

# అబ్దుల్ కలాం జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శం

### మాజీ రాష్ట్రపతి జయంతి కార్యక్రమంలో అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ



అచ్చంపేట, అక్టోబర్ 15 (మనం న్యూస్): భారత మాజీ రాష్ట్రపతి, ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ ఏ.పి.జె. అబ్దుల్ కలాం జీవితం నేటి యువతకు స్ఫూర్తిదాయకమని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. గురువారం అచ్చంపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన అబ్దుల్ కలాం జయంతి కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవితో కలిసి ఆయన పాల్గొని ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూ.. సామాన్య కుటుంబంలో జన్మించి, అసాధారణ ప్రతిభతో దేశ అత్యున్నత పదవైన రాష్ట్రపతి స్థాయికి ఎదిగిన మహనీయుడు డాక్టర్ అబ్దుల్ కలాం అని కొనియాడారు. 1931 అక్టోబర్ 15న తమిళనాడు రాష్ట్రంలోని రామేశ్వరంలో జన్మించిన కలాం, చిన్నతనం నుంచే కష్టపడి చదివి శాస్త్రవేత్తగా ఎదిగారని తెలిపారు. భారతదేశ క్షిపణి, అంతరిక్ష పరిశోధన రంగాల అభివృద్ధికి విశేష కృషి చేసి, ప్రపంచ దేశాల ముందు భారత శాస్త్ర సాంకేతిక సామర్థ్యాన్ని చాటిచెప్పారని పేర్కొన్నారు. అందుకే ఆయనను దేశ ప్రజలు ప్రేమగా 'మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా'గా పిలుచుకుంటారని అన్నారు. 2002 నుంచి 2007 వరకు భారత రాష్ట్రపతిగా సేవలందించిన కలాం, రాష్ట్రపతి పదవికే వన్నె తెచ్చారని ఎమ్మెల్యే కొనియాడారు. పదవిలో ఉన్నా, సాధారణ జీవనశైలిని కొనసాగిస్తూ విద్యార్థులు, యువతతో నిరంతరం మమేకమయ్యారని గుర్తుచేశారు. 'కలలు కనండి.. ఆ కలలను సాకారం చేసుకునేందుకు కష్టపడి పనిచేయండి' అనే ఆయన సందేశం యువతకు దిశానిర్దేశం చేస్తుందని అన్నారు. విద్య, విజ్ఞానం, క్రమశిక్షణ, దేశభక్తి, నిరంతర కృషితో జీవితంలో ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చని కలాం జీవితం నిరూపించిందని తెలిపారు. దేశాభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషించాలని, అబ్దుల్ కలాం ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని శాస్త్ర సాంకేతిక రంగాల్లో రాణించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. దేశానికి ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని, ఆయన చూపిన మార్గంలో నడవడమే ఆయనకు అర్పించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ డాక్టర్ మల్లు రవి, ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొని మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం చిత్రపటానికి నివాళులర్పించారు.



## మణిగిల్లలో సమస్యల పరిష్కారానికి కృషి

### సర్పంచ్ పలుస శ్రీనివాస్ గౌడ్

పెద్దమందడి అక్టోబర్ 16 (మనం ప్రతినిధి) : మండల పరిధిలోని మణిగిల్ల గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని గ్రామ సర్పంచ్ పలుస శ్రీనివాస్ గౌడ్ అన్నారు. గురువారం మార్నింగ్ వాక్ లో భాగంగా 3, 4 వ వార్డుల్లో పర్యటించి డ్రైనేజీ, వీధి దీపాలు, పారిశుధ్య సమస్యలపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. సమస్య చిన్నదైనా, పెద్దదైనా ప్రతి నిత్యం ప్రజల మధ్య ఉంటూ వారి అవసరాలు తీరుస్తానని తెలిపారు. త్వరలోనే కొత్త డ్రైనేజీలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అవసరం ఉన్న చోట రేపటి నుంచి కంప చెట్లను తొలగిస్తామన్నారు. కార్యక్రమంలో వార్డు సభ్యుడు జాజుల గణేష్, నాగరాజు, బోయ నారాయణ, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## కొల్లాపూర్ వాసికి డాక్టరేట్



కొల్లాపూర్ 16 అక్టోబర్ (మనం న్యూస్) : కొల్లాపూర్ పట్టణానికి చెందిన బి. మహేష్ నాయుడు కి ప్రతిష్ఠాత్మక హైదరాబాద్ విశ్వవిద్యాలయం డాక్టరేట్ పట్టా ప్రదానం చేసింది. "అనుమాండ్ల భూమయ్య పద్యకావ్యాలు -పరిశీలన" అనే అంశంపై ఆచార్య డి. విజయలక్ష్మిగారి పర్యవేక్షణలో చేసిన పరిశోధనకు గాను మహేష్‌కు డాక్టరేట్ లభించింది. మధ్యతరగతి కుటుంబానికి చెందిన బోగిని ఈదన్న, వెంకటమ్మ దంపతుల పెద్ద కుమారుడైన మహేష్‌కు పాఠశాల దశ నుంచే సాహిత్యంపై మక్కువ ఏర్పడింది. ఉన్నత విద్య కోసం హైదరాబాద్‌కు వచ్చిన మహేష్ పార్ట్‌టైం పనులు చేసుకుంటూనే హైదరాబాద్ విశ్వవిద్యాలయంలో ప్రవేశం పొంది, అక్కడ తెలుగులో పీజీ, పీహెచ్‌డీ పూర్తి చేయడం విశేషం. గతంలో జాతీయ స్థాయిలో నిర్వహించే నెట్ పరీక్షల్లో జేఆర్ఎఫ్‌కు కూడా అర్హత సాధించారు. "మారుమూల ప్రాంతానికి, పేద మధ్యతరగతి కుటుంబానికి చెందిన నేను డాక్టరేట్ పట్టా పొందే స్థాయికి రావడం వెనుక మా అమ్మే ప్రధాన కారణం" అని మహేష్ తెలిపారు. డాక్టరేట్ పట్టా పొందిన సందర్భంగా మహేష్‌కు కుటుంబ సభ్యులు, మిత్రులు, అధ్యాపకులు, రచయితలు, సాహితీ అభిమానులు అభినందనలు తెలిపారు.

## గవర్నర్ కోటా ఎమ్మెల్సీగా అమరవాది

# లక్ష్మీనారాయణ గుప్తాకు అవకాశం కల్పించాలి

### ఆర్యవైశ్య యువ నాయకులు మాదంశెట్టి భాను ప్రసాద్



నాగర్ కర్నూల్( మనం న్యూస్ అక్టోబర్ 15) : తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు, ఆర్యవైశ్యుల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ప్రముఖ సామాజిక సేవకులు శ్రీ అమరవాది లక్ష్మీనారాయణ గుప్తా కు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని ఆర్యవైశ్య యువ నాయకులు మాదంశెట్టి భాను ప్రసాద్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఆధ్యాత్మిక, ధార్మిక, సేవా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తూ, ఆర్యవైశ్య యువతకు మార్గదర్శిగా, దిక్సూచిగా నిలుస్తున్న గుప్త. ప్రభుత్వానికి అన్ని వేళలా అండగా ఉంటున్నారని ఆయన అన్నారు. ఇలాంటి సేవా తత్పరులు, సమాజం కోసం పాటుపడే వ్యక్తికి ఎమ్మెల్సీగా అవకాశం ఇస్తే, తెలంగాణలోని లక్షలాది మంది ఆర్యవైశ్యులకు తగిన ప్రాధాన్యత ఇచ్చినట్లు అవుతుందని, ప్రభుత్వంపై మరింత నమ్మకం పెరుగుతుందని భాను ప్రసాద్ పేర్కొన్నారు. కాబట్టి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవ తీసుకుని గవర్నర్ కోటాలో అమరవాది లక్ష్మీనారాయణ గుప్తా కుఎమ్మెల్సీ పదవి కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



## దసరా సందర్భంగా వృద్ధులకు బట్టలు పంపిణీ

కొల్లాపూర్ 16 అక్టోబర్ (మనం న్యూస్) : కొల్లాపూర్ పట్టణంలోని విశ్వశాంతి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నడపబడుచున్న వృద్ధాశ్రమం లో అధ్యక్షులు కృష్ణమోహన్ ట్రెజరర్ చిట్టిబాబు వృద్ధులకు దసరా పండుగ సందర్భంగా 30 మందికి నూతన వస్త్రములు పంపిణీ చేయనైనది దసరా పండుగలో అందరూ ఆనందంగా గడపాలని ప్రతి సంవత్సరం ఆశ్రమంలో బట్టలు పంపిణీ కార్యక్రమం జరుగుతుందని నిర్వాహకులు కృష్ణమోహన్ తెలియజేశారు బట్టలు తీసుకున్న వృద్ధులు ఎంతో ఆనందాన్ని తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో శివకుమార్, విష్ణు, వెంకటేశ్వరమ్మ, క్రాంతి మొదలగువారు పాల్గొన్నారు

## మిడ్జిల్ మండల డిప్యూటీ తాసీల్దార్ రవికాంత్‌కు

# గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటు దరఖాస్తు అందజేత

మిడ్జిల్ అక్టోబర్ 15 (మనం న్యూస్) : మిడ్జిల్ మండల తహసీల్దార్ కార్యాలయంలో ఈ రోజు తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర సీనియర్ నాయకులు, మహబూబ్ నగర్ జిల్లా ఖాదీజఖ డైరెక్టర్ బిర్లా ఎల్లయ్య తన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటు హక్కు దరఖాస్తును మిడ్జిల్ మండల డిప్యూటీ తాసిల్దార్ రవికాంత్ కు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా బిర్లా ఎల్లయ్య మాట్లాడుతూ, ప్రతి గ్రాడ్యుయేట్ తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని, ప్రజాస్వామ్యంలో ఓటు చాలా విలువైనదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఎల్ఓ కొండయ్య మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.





## లలితా త్రిపుర సుందరిగా అభయమిచ్చిన అమ్మవారు

### మిడ్జిల్‌లో భక్తిశ్రద్ధలతో దేవి నవరాత్రి వేడుకలు

**పూజ లో పాల్గొన్న ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మేడిపల్లి బాల్‌రెడ్డి దంపతులు**

మిడ్జిల్, అక్టోబర్ 15 (మనం న్యూస్) : దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం మిడ్జిల్‌లో భక్తులకు అమ్మవారు శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవిగా దివ్య రూపంలో దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయంలో అమ్మవారి పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో, అత్యంత వైభవంగా నిర్వహించారు. మిడ్జిల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మేడిపల్లి బాల్ రెడ్డి – మాధవి దంపతులు పూజ కార్యక్రమానికి హాజరుకాగా, ఆలయ అర్చకులు శ్రీను అయ్యగారు, సంతోష్ అయ్యగారు శాస్త్రోక్తంగా వేద మంత్రోచ్చారణల నడుమ విశేష పూజలు, సంకల్పం, కుంకుమార్చన మరియు దివ్య మంగళహారతి కార్యక్రమాలను జరిపించారు.

**సకల శుభ ప్రదాయిని జగన్మాత**

ఈ సందర్భంగా అర్చకులు అమ్మవారి విశిష్టతను వివరిస్తూ "త్రిపుర సుందరీ దేవి సృష్టి, స్థితి, లయ కారకురాలైన మూలశక్తి. శ్రీచక్రరాజ నిలయురాలైన ఆ జగన్మాతను శరన్నవరాత్రుల్లో పూజించడం వల్ల ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, సర్వ అభీష్టాలు సిద్ధించడమే కాకుండా కుటుంబాల్లో ప్రశాంతత, సుఖసంతోషాలు చేకూరుతాయి" అని తెలిపారు. భక్తుల కోర్కెలను తీర్చే కల్పవల్లిగా లలితా దేవి అనుగ్రహిస్తుందని పేర్కొన్నారు.

**సందడిగా మారిన ఆలయం**

ఈ పవిత్ర కార్యక్రమంలో మిడ్జిల్ సర్పంచ్ ఎడ్ల శంకర్, భవానీ స్వాములు, స్థానిక మహిళలు మరియు గ్రామ ప్రజలు విశేష సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తరించారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు తీర్థప్రసాద వితరణ చేపట్టారు.



## ఏదుల రైతులకు రూ.25 లక్షల పరిహారం ఎందుకు ఇవ్వలేదు?

రేవల్లి, అక్టోబర్ 15 (మనం న్యూస్): ప్రాజెక్టు కోసం భూములిచ్చిన ఏదుల రైతులకు రూ.25 లక్షల పరిహారం చెల్లించకుండా బీఆర్ఎస్ నాయకులు ఇప్పుడు ఆందోళనలు చేయడం ఏమిటని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ప్రశ్నించారు. గురువారం రేవల్లి, ఏదుల మండలాల్లోని బండరావిపాకుల, కొంకలపల్లి, ఏదుల గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసి, కొన్ని నిర్మాణాలను ప్రారంభించారు. ఏదుల ప్రాజెక్టు కోసం సుమారు 2,500 ఎకరాల భూములు సమకూర్చిన రైతులకు న్యాయం చేయాల్సిన బాధ్యత గత పాలకులపై ఉందన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఇచ్చిన హామీలు, రైతులకు చేసిన చెల్లింపులపై బీఆర్ఎస్ నాయకులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఏదుల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతోందని, ఎమ్మార్వో, ఎంపీడీవో కార్యాలయాల నిర్మాణంతో పాటు కేజీబీవీ, ఎస్సీ, బీసీ వసతి గృహాలు, జూనియర్ కళాశాల, వ్యవసాయ శాఖ కార్యాలయం ఏర్పాటుకు కృషి చేస్తామని తెలిపారు. ఏదులలో 10 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదామును, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, కొంకలపల్లిలో 5 వేల మెట్రిక్ టన్నుల గోదామును ప్రారంభించారు. ఏదుల పరిధిలోని సుమారు 400 ఎకరాలతో పాటు అనంతపురం సాగుభూములకు నీరందించేలా చర్యలు తీసుకుంటామని, అవసరమైతే మినీ లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటును పరిశీలిస్తామని చెప్పారు. పరిహారం అందని అర్హులైన రైతులకు రూ. 12.50 లక్షలు త్వరగా చెల్లించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. బండరావిపాకులలో ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి, ప్రాథమిక పాఠశాల ప్రహరీ గోడకు శంకుస్థాపన చేశారు. రేవల్లిలో అనారోగ్యంతో బాధపడుతున్న మున్నూరు నరసింహను పరామర్శించి, శేఖర్ రెడ్డి కుటుంబానికి సానుభూతి తెలిపారు. అనంతరం వనపర్తి పట్టణంలోని పీజీ కళాశాల బాలుర, బాలికల వసతి గృహాల నిర్మాణానికి భూమిపూజ చేశారు. పనులు వేగంగా పూర్తి చేసి వచ్చే విద్యా సంవత్సరం నాటికి అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు.

## వైభవంగా తిరుమలనాథ స్వామి ఆలయ పునఃప్రతిష్ఠ



రాజాపూర్ అక్టోబర్ 16 (మనం న్యూస్) : రాజాపూర్ మండలం చొక్కంపేట్ గ్రామంలో శ్రీశ్రీశ్రీ స్వయంభూ లక్ష్మీ సమేత తిరుమలనాథ స్వామి ఆలయ పునర్నిర్మాణం, గరుడ ధ్వజస్తంభం మరియు విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాలు రెండవ రోజు వైభవంగా కొనసాగాయి. రెండవ రోజు కార్యక్రమంలో భాగంగా పంచమి ప్రాతఃకాల పూజ, లక్ష్మీ గణపతి హోమం, నవగ్రహ, వాస్తు, సర్వతోభద్ర, లక్ష్మీనారాయణ హోమం, యంత్ర పూజ, అభిషేకం, మూలమంత్ర హోమం, మహా సంప్రోక్షణ నిర్వహించారు. అనంతరం గ్రామోత్సవం, స్వామివారి పల్లకీ ఊరేగింపు, ధాన్యాధివాసం, శయ్యాధివాసం, హారతి, యంత్ర పుష్ప పూజ కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి కుటుంబ సమేతంగా పాల్గొని హోమ కార్యక్రమాల్లో పాల్గొని, తిరుమలనాథ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలంతా ఆయురారోగ్యాలతో, పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, ఉమ్మడి దొండ్లపల్లి సర్పంచులు, మాజీ సర్పంచులు, మండల నాయకులు, గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ చైర్మన్, తిరుమలనాథ స్వామి భక్తులు, యువకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## విద్యుదాఘాతంతో కాడెద్దు మృతి

### రైతుకు తీరని నష్టం.. అధికారుల సమన్వయ లోపంపై విమర్శలు

**ప్రమాదకరంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్**



మహబూబ్ నగర్, అక్టోబర్ 15, మనం ప్రతినిధి : భూత్పూర్ మండల పరిధిలోని గోపనపల్లి గ్రామంలో విద్యుత్ ప్రమాదం కారణంగా రైతు బగ్గీ తిరుపతయ్యకు చెందిన కాడెద్దు మృతి చెందాయి. వ్యవసాయ పనులకు ఉపయోగపడే కాడెద్దును కోల్పోవడంతో రైతుకు తీవ్ర ఆర్థిక నష్టం వాటిల్లింది. స్థానికుల వివరాల ప్రకారం.. వ్యవసాయ పొలం వద్ద కిందికి ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను తాకడంతో ఎద్దు విద్యుదాఘాతానికి గురై మృత్యువాత పడింది. ట్రాన్స్‌ఫార్మర్ దిమ్మె నిబంధనలకు విరుద్ధంగా కిందికి ఉండటం వల్లే ఈ ప్రమాదం జరిగిందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఘటనపై విద్యుత్ అధికారులకు సమాచారం అందించగా, పశువైద్య అధికారులను సంప్రదించాలని సూచించినట్లు స్థానికులు తెలిపారు. పశు వైద్య అధికారులకు సమాచారం ఇచ్చేందుకు ప్రయత్నించగా, విద్యుత్ శాఖ అధికారులను సంప్రదించాలని సూచించినట్లు పేర్కొన్నారు. దీంతో బాధిత రైతుకు తక్షణ సహాయం అందించే విషయంలో సంబంధిత శాఖల మధ్య సమన్వయ లోపం స్పష్టంగా కనిపించిందని గ్రామస్తులు విమర్శిస్తున్నారు. విద్యుత్ ప్రమాదాల నివారణకు ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ పరికరాల వద్ద తగిన రక్షణ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని వారు అభిప్రాయపడుతున్నారు. ఘటనపై సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి, ప్రమాదానికి గల కారణాలను గుర్తించడంతో పాటు బాధిత రైతుకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## రాష్ట్రస్థాయి ఎస్‌జిఎఫ్ కరాటే పోటీలకు ఎంపికైన కొత్తకోట విద్యార్థి



కొత్తకోట, అక్టోబర్ 14 (మనం న్యూస్) : ఉమ్మడి జిల్లా ఎస్ జి ఎఫ్ రాష్ట్రస్థాయి కరాటే పోటీల ఎంపికలు గురువారం నారాయణపేటలోని ఏఆర్ఎం ఫంక్షన్ హాల్ లో జరిగాయి. ఉమ్మడి జిల్లా సెక్రెటరీ శ్రీనివాస్ రెడ్డి, డివైఎస్ఓ వెంకటేశ్వర్ శెట్టి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఎంపికల్లో కొత్తకోటకు చెందిన గాడ్స్ ఆన్ వారియర్స్ షోతో ఖాన్ కరాటే అకాడమీ విద్యార్థి కే. కార్తికేయ రాష్ట్రస్థాయికి ఎంపికయ్యాడు. అండర్ -14 సంవత్సరాల 35 కేజీల విభాగంలో అతను ఎంపిక కావడం విశేషం. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా సెక్రెటరీ, డివైఎస్ఓ, క్లబ్ ఫౌండర్ అబ్దుల్ నబీ, క్లబ్ సీనియర్ కరాటే మాస్టర్స్ జి. హరీష్ యాదవ్, జాఫర్ సాదిక్, ఇంతియాజ్, మహేష్ లు విద్యార్థిని అభినందించారు.

## లలితా త్రిపురసుందరి దేవిగా అమ్మవారు

కొత్తకోట, అక్టోబర్ 14 (మనం న్యూస్):దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఐదవ రోజు గురువారం కొత్తకోట పట్టణంలోని శ్రీ అంబా భవానీ దేవాలయం, శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి దేవాలయాల్లో అమ్మవార్లను శ్రీ లలితా త్రిపురసుందరి దేవిగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. ఈ సందర్భంగా ఉదయం నుంచే ఆలయాలకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఆలయాల్లో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలు, కుంకుమార్చనల్లో భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేశారు. ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అమ్మవార్ల దర్శనంతో ఆలయాలు భక్తజన సందోహంతో సందడిగా మారాయి.













# అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణస్వీకారం

**రైతుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేయాలి : ఎంపీ డాక్టర్ మల్లు రవి**

**ఏడాదిలో అచ్చంపేట మార్కెట్ యార్డు రూపురేఖలు మారుస్తాం : ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ**

**రైతులకు మద్దతు ధర అందేలా కృషి చేయాలి : ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి**

అచ్చంపేట, అక్టోబర్ 15 (మనం న్యూస్): అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణస్వీకార మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన మార్కెట్ కమిటీ చైర్మన్‌గా గోపాల్ రెడ్డి, వైస్ చైర్మన్‌గా శివ గౌడ్‌తో పాటు పాలకమండలి డైరెక్టర్లు ప్రమాణస్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించారు.

**రైతులకు మద్దతు ధర అందించాలి: ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి**

ఈ సందర్భంగా నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి మాట్లాడుతూ.. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకమండలి రైతుల పక్షాన నిలబడి, వారికి గిట్టుబాటు ధర లభించేలా కృషి చేయాలని సూచించారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేసే ప్రభుత్వంగా ప్రజా ప్రభుత్వం గుర్తింపు పొందిందని పేర్కొన్నారు. ఒక రైతును వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమించడం సంతోషకరమని, రైతుల సమస్యలను అర్థం చేసుకొని వాటి పరిష్కారానికి నూతన పాలకవర్గం ప్రాధాన్యమివ్వాలని ఆకాంక్షించారు.

**ఏడాదిలో అచ్చంపేట మార్కెట్ యార్డు రూపురేఖలు మారుస్తాం: ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ**

అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూ.. భారతదేశంలో అత్యధిక ప్రజలకు వ్యవసాయమే జీవనాధారమని, రైతుల సంక్షేమం దేశ అభివృద్ధికి కీలకమని అన్నారు. అచ్చంపేట నియోజకవర్గంలో వేరుశనగ, మొక్కజొన్న, పత్తి, వరి పంటలను రైతులు అధికంగా సాగు చేస్తున్నారని తెలిపారు. రైతులకు మెరుగైన మార్కెటింగ్ సదుపాయాలు కల్పించేందుకు అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ యార్డును ఏడాది కాలంలో అభివృద్ధి చేసి, తెలంగాణ రాష్ట్రంలోనే ఆదర్శ మార్కెట్‌గా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. మార్కెట్ యార్డులో రూ. 2.10 కోట్లతో షెడ్ల నిర్మాణం చేపట్టనున్నట్లు, పులిజాలలో రూ. 10 కోట్లతో భారీ గోదాములను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. మార్కెట్‌కు వచ్చే రైతులు విశ్రాంతి తీసుకునేందుకు వసతి గదులు, తాగునీరు, భోజన సదుపాయాలు కల్పించేలా చర్యలు చేపడతామని తెలిపారు. రైతులకు వివిధ మార్కెట్లలో లభిస్తున్న పంటల ధరలు తెలుసుకునేందుకు మార్కెట్ యార్డులో ఎల్‌ఈడీ బోర్డులు ఏర్పాటు చేస్తామని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో ఏ మార్కెట్‌లో పంటలకు అత్యధిక ధర లభిస్తుందో రైతులు తెలుసుకునేలా సమాచారాన్ని అందుబాటులో ఉంచుతామని, అచ్చంపేట మార్కెట్‌కు వచ్చే రైతులకు మెరుగైన ధర లభించేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అమ్రాబాద్, బల్మూరు, లింగాల ప్రాంతాల్లో ఉపమార్కెట్ యార్డులను ప్రారంభించేందుకు కృషి చేస్తామని వెల్లడించారు. ప్రపంచవ్యాప్తంగా ఎల్‌నినో ప్రభావం, ముఖ్యంగా సూపర్ ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో నీటి కొరత, విద్యుత్ సమస్యలు తలెత్తే అవకాశాలున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజలు నీటిని, విద్యుత్‌ను పొదుపుగా వినియోగించుకోవాలని సూచించారు. రైతులకు కనీస మద్దతు ధర అందించడంతో పాటు వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.

**రైతుల అవసరాలను గుర్తించి సేవలందించాలి: ఎంపీ డాక్టర్ మల్లు రవి**

నాగర్‌కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి మాట్లాడుతూ.. అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా రైతును నియమించడం సంతోషకరమని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసే వారికి తగిన గుర్తింపు, బాధ్యతలు అప్పగిస్తామని పేర్కొన్నారు. నూతన పాలకవర్గం రైతుల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలని సూచించారు. మార్కెట్‌కు వచ్చే రైతులను ఆత్మీయంగా పలకరించి, వారి సమస్యలను తెలుసుకోవాలని, వారికి అవసరమైన సదు-పాయాలను కల్పించేందుకు పాలకమండలి సభ్యులు చొరవ చూపాలని అన్నారు. రైతులకు మార్కెట్‌లో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, వారి అవసరాలను గుర్తించి పరిష్కరించాలని సూచించారు. రైతులకు కాంగ్రెస్ పార్టీపై, నూతన పాలకమండలిపై ఉన్న నమ్మకాన్ని నిలబెట్టుకునేలా ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

**రైతుల సంక్షేమమే ప్రధాన లక్ష్యం**

నూతన పాలకవర్గం రైతులకు మెరుగైన మార్కెటింగ్ సదుపాయాలు కల్పించడం, పంటలకు గిట్టుబాటు ధర అందేలా చూడటం, మార్కెట్ యార్డులో మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని నాయకులు ఆకాంక్షించారు. వ్యవసాయ మార్కెట్ ద్వారా రైతులకు మెరుగైన సేవలు అందించి, వారి సమస్యలకు పరిష్కారం చూపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యులు, పార్టీ శ్రేణులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.





# సీనియర్ జర్నలిస్టు శివ కుమార్‌కు సన్మానం

గోపాల్ పేట అక్టోబర్ 15:( మనం న్యూస్) : కేసరి గ్రూప్ కు చెందిన తెలంగాణ కేసరి, నవ భారత్, నేటి కేసరి దినపత్రికల 19వ వార్షికోత్సవ వేడుకలు హైదరాబాద్ లోని హోటల్-ఊజ గ్రాండ్ లో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ కేసరి ఎడిటర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, జర్నలిస్టులు ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తూ ప్రజలకు మేలు జరిగేలా వార్తలు రాయాలని సూచించారు. ప్రభుత్వం చేపడుతున్న పథకాలను వివరిస్తూనే, ఎల్లప్పుడూ ప్రజల పక్షాన ఉండి ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవడమే జర్నలిస్టు ప్రధాన పాత్ర అని అన్నారు. స్టేట్ కోఆర్డినేటర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, జర్నలిస్టులు నిర్భయంగా, నిజాయితీగా వార్తలు అందించినప్పుడే ప్రజాభిమానం పొందుతారని అన్నారు. అనంతరం తెలంగాణ కేసరి ఎడిటర్ వెంకటేశ్వరరావు, కోఆర్డినేటర్ వెంకటేశ్వర్లు కలిసి వనపర్తి జిల్లా తెలంగాణ కేసరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జి. శివకుమార్ ను ఘనంగా సన్మానించి మెమెంటో అందజేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా సీనియర్ జర్నలిస్టులు కొంతం ప్రశాంత్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# బాధితుడికి అండగా నిలిచిన 'రోజా భాస్కర్ నాయక్'

**తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదకు 20 వేల ఆర్థిక సాయం**

మిడ్జిల్ అక్టోబర్ 15(మనం న్యూస్) : ఆపదలో ఉన్నామంటూ ఆర్తనాదం చేసిన ఒక నిరుపేద కుటుంబానికి ప్రముఖ ప్రజా సేవకుడు, ఉదారవాది రోజా భాస్కర్ నాయక్ మానవత్వంతో అండగా నిలిచారు. పవిత్రమైన సేవానిరతిని చాటుకుంటూ తక్షణ ఆర్థిక సాయాన్ని అందించి ఆదుకున్నారు. మిడ్జిల్ మండలం వేముల గ్రామానికి చెందిన గద్వాల్ రాజు ఇటీవల తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. వైద్య ఖర్చులకు సరిపడా డబ్బులు లేక, చికిత్స పొందలేక ఆసుపత్రి బెడ్‌పై నరకయాతన అనుభవిస్తూ రాజు సాయం కోసం వేడుకున్నారు. ఈ విషయాన్ని గమనించిన గ్రామానికి చెందిన వల్లూరు ఆంజనేయులు వెంటనే ప్రజా సేవకుడు రోజా భాస్కర్ నాయక్ దృష్టికి తీసుకువెళ్లారు.

బాధితుడి దయనీయ స్థితిని విని తీవ్రంగా చలించిపోయిన రోజా భాస్కర్ నాయక్ స్పందించడంలో ఎంతో వేగం చూపించారు. బాధితుడికి వైద్య చికిత్సలో ఎలాంటి అంతరాయం కలగకూడదనే ఉద్దేశంతో తక్షణ సహాయం కింద ₹20,000 (ఇరవై వేల రూపాయల) నగదు సాయాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడంలోనే నిజమైన తృప్తి ఉందన్నారు. ప్రతి ఒక్కరూ తమకు తోచిన రీతిలో నిరుపేదలకు సాయపడాలని పిలుపునిచ్చారు. సమయానికి స్పందించి ఆర్థిక ఊరటనిచ్చిన రోజా భాస్కర్ నాయక్ ఉదారతపై వేముల గ్రామస్తులు మరియు బాధితుడి కుటుంబ సభ్యులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఆయన సేవాభావాన్ని స్థానికులు కొనియాడారు.



# రైతులకు అండగా ప్రజా ప్రభుత్వం

**సాగులో ఆధునిక పద్ధతులకు ప్రోత్సాహం!**

**అచ్చంపేటలో రైతులకు స్ప్రింక్లర్ సెట్ల పంపిణీ**

**రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం**

**వ్యవసాయ అభివృద్ధే ధ్యేయం: ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ**



అచ్చంపేట, అక్టోబర్ 15 (మనం న్యూస్): రైతులకు సాగునీటి వినియోగంలో పొదుపు, ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించడం, సాగు ఖర్చులను తగ్గించి వ్యవసాయాన్ని మరింత లాభసాటిగా మార్చడం లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. గురువారం అచ్చంపేట పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో అచ్చంపేట మండలానికి చెందిన రైతు లబ్ధిదారులకు స్ప్రింక్లర్ సెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి, టీపీసీసీ ఉపాధ్యక్షులు, నాగర్‌కర్నూల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి హాజరై రైతులకు స్ప్రింక్లర్ సెట్లను అందజేశారు.

**సాగునీటి పొదుపునకు స్ప్రింక్లర్ సెట్లు ఎంతో ఉపయోగకరం**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూ.. రైతులకు అవసరమైన వ్యవసాయ పరికరాలను అందుబాటులోకి తీసుకురావడం ద్వారా సాగును మరింత సులభతరం చేయవచ్చని అన్నారు. వ్యవసాయంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవడం ద్వారా నీటిని పొదుపు చేయడంతో పాటు పంటల సాగులో మెరుగైన ఫలితాలను సాధించే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రస్తుతం వ్యవసాయ రంగంలో నీటి వనరుల సమర్థ వినియోగం ఎంతో ముఖ్యమని, స్ప్రింక్లర్ వంటి ఆధునిక సాగునీటి పరికరాలు రైతులకు ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు. అవసరానికి అనుగుణంగా నీటిని పంటలకు అందించడం ద్వారా సాగునీటి వృథాను తగ్గించేందుకు వీలవుతుందని వివరించారు. రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన పెంచుకొని, అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

**రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం**

రైతుల సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. రైతులకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తూ, వ్యవసాయాన్ని మరింత లాభసాటిగా మార్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. రైతులకు ఆధునిక పరికరాలు అందించడం, సాగునీటి వినియోగంలో పొదుపును ప్రోత్సహించడం వంటి కార్యక్రమాలు వ్యవసాయ అభివృద్ధికి దోహదపడతాయని అన్నారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంతో పాటు వారికి అందుబాటులో ఉన్న ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు చేరేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. వ్యవసాయ రంగం బలోపేతం కావాలంటే రైతులకు అవసరమైన వనరులు, సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వ్యవసాయ శాఖకు సంబంధించిన అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



## పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించాలి!

**చౌక ధరల దుకాణాల ద్వారా 14 రకాల నిత్యావసర వస్తువులు పంపిణీ చేయాలి**

**ఐద్వా మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు నిర్మల డిమాండ్**

అచ్చంపేట అక్టోబర్ 15 (మనం న్యూస్): పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలను తక్షణమే తగ్గించాలని, చౌక ధరల దుకాణాల ద్వారా 14 రకాల నిత్యావసర వస్తువులను పేదలకు పంపిణీ చేయాలని ఐద్వా మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు నిర్మల రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఐద్వా మహిళా సంఘం ఆధ్వర్యంలో అచ్చంపేట ఆర్డీవో కార్యాలయ సిబ్బంది నజీరుద్దీన్‌కు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నిర్మల మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా నిత్యావసర వస్తువుల ధరలు పెరగడంతో పేదలు, కూలీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెరిగిన ధరల కారణంగా కుటుంబాలకు అవసరమైన సరుకులను కొనుగోలు చేయలేక పేదలు అర్ధాకలితో జీవిస్తున్నారని, కొందరు పస్తులుండాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని అన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి ధరలను నియంత్రించి పేదలకు ఉపశమనం కల్పించాలని కోరారు. చౌక ధరల దుకాణాల ద్వారా ఉప్పు, పప్పులు, చింతపండు, చక్కెర, వంటనూనె, గోధుమపిండి, సబ్బులు తదితర 14 రకాల నిత్యావసర వస్తువులను తక్కువ ధరలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. పేదలకు నాణ్యమైన, పౌష్టికాహారం అందుబాటులో ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సూచించారు. నాసిరకమైన ఆహార పదార్థాల వినియోగం వల్ల గర్భిణులు, ఇతర మహిళలు రక్తహీనత వంటి సమస్యలకు గురయ్యే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని నాణ్యమైన ఆహార పదార్థాలను చౌక ధరల దుకాణాల ద్వారా అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వా మహిళా సంఘం నాయకులు చిట్టెమ్మ, తిరుపతమ్మ, రేణమ్మ, కళావతి, భారతమ్మ, పద్మ, శాంతి తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే లక్ష్యంగా మార్కెట్ అభివృద్ధికి కృషి చేయాలి!

**నూతన మార్కెట్ కమిటీ చైర్మన్ అడుపాల గోపాల్‌రెడ్డికి పబ్లిక్ క్లబ్ ప్రతినిధుల సన్మానం**

అచ్చంపేట, అక్టోబర్ 15 (మనం న్యూస్): అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్‌గా ఎన్నికైన అడుపాల గోపాల్‌రెడ్డిని అచ్చంపేట పబ్లిక్ క్లబ్ ప్రతినిధులు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పబ్లిక్ క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ నూతన చైర్మన్ తన పదవీకాలంలో అచ్చంపేట వ్యవసాయ మార్కెట్‌ను మరింత అభివృద్ధి పథంలో నడిపించాలని ఆకాంక్షించారు. రైతులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ వారి సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. వ్యవసాయ ఉత్పత్తుల విక్రయాల సమయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. మార్కెట్ అభివృద్ధితో పాటు రైతుల ప్రయోజనాలే లక్ష్యంగా పనిచేస్తూ చైర్మన్ తన పదవీకాలంలో మంచి పేరు సంపాదించాలని పబ్లిక్ క్లబ్ ప్రతినిధులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ క్లబ్ అధ్యక్షుడు అంగిరేకుల బిక్షపతి, ప్రధాన కార్యదర్శి కానోజ్ మనోహర్ ప్రసాద్, ఉపాధ్యక్షుడు కందికొండ శ్రీధర్, కోశాధికారి పోకల ప్రవీణ్, సహాయ కార్యదర్శి మహమ్మద్ ఫయుం, క్రీడా కార్యదర్శి మందుల దశరథం, కార్యవర్గ సభ్యులు, గౌరవ సభ్యులు సిద్దిక్, పిల్లి హరిచంద్ర, కొండూరు చంద్రశేఖర్, బెల్లీ ఆంజనేయులు, కానుగుల శివ తదితరులు పాల్గొన్నారు.





## మిడ్జిల్‌లో ఘనంగా బతుకమ్మ, దసరా సంబరాలు!

**స్వచ్ఛంద సేవకురాలు రోజా భాస్కర్ నాయక్ ఆధ్వర్యంలో ఆకట్టుకుంటున్న ఉత్సవాలు**

మిడ్జిల్ అక్టోబర్ 15(మనం న్యూస్) : మిడ్జిల్ మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో బతుకమ్మ, దసరా సంబరాలు ఎంతో కోలాహలంగా, ఘనంగా జరుగుతున్నాయి. ప్రముఖ స్వచ్ఛంద సేవకుడు రోజా భాస్కర్ నాయక్ ఆధ్వర్యంలో మహిళలందరూ పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఉత్సాహంగా, సంతోషభరిత వాతావరణంలో బతుకమ్మ సంబరాలను జరుపుకుంటున్నారు. సేవా కార్యక్రమాల్లో సదా ముందుంటూ సామాజిక, సేవా కార్యక్రమాల్లో ఎల్లప్పుడూ చురుగ్గా పాల్గొంటూ ప్రజల ఆదరాభిమానాలు చూరగొంటున్న రోజా భాస్కర్ నాయక్.. ఇటీవల జరిగిన గణేష్ ఉత్సవాల సందర్భంగా మిడ్జిల్ మహిళలకు 250 చీరలు పంపిణీ చేసి సర్వత్రా ప్రశంసలు అందుకున్నారు. ఆమె నిరంతరం చేపడుతున్న ప్రజా సేవ, మహిళా సంక్షేమ కార్యక్రమాలు స్థానికంగా అందరి మన్ననలు పొందుతున్నాయి.

**మహిళలను విశేషంగా ఆకట్టుకుంటున్న ఉత్సవాలు**

గణేష్ నవరాత్రుల తరహాలోనే, ప్రస్తుత దసరా నవరాత్రి ఉత్సవాలలోనూ మహిళలను విశేషంగా ఆకట్టుకునేలా రోజా భాస్కర్ నాయక్ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను అత్యంత అట్టహాసంగా నిర్వహిస్తున్నారు. రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, మహిళలందరూ ఒకచోట చేరి బతుకమ్మ పాటలు పాడుతూ, కోలాటాలు ఆడుతూ పండుగ వాతావరణాన్ని నింపేశారు.



# దుర్గామాత ఆశీస్సులు ప్రతిఒక్కరిపై ఉండాలి

## నాగర్ కర్నూల్ మాజీ ఎంపీ పోతుగంటి రాములు

కల్వకుర్తి అక్టోబర్15 (మనం న్యూస్) : సమాజంలో ప్రతిఒక్కరు భక్తి భావంతో మెలగడంతో పాటు నవరాత్రులు దుర్గామాతను భక్తిశ్రద్ధలతో పూజించాలని నాగర్ కర్నూల్ మాజీ ఎంపీ పోతుగంటి రాములు సూచించారు. గురువారం కల్వకుర్తి పట్టణంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో నిర్వహిస్తున్న దసరా నవరాత్రి ఉత్సవాల్లో మాజీ ఎంపీ పోతుగంటి రాములు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ పోతుగంటి రాములుకు శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయ ఫౌండర్ చైర్మన్ జూలూరి రమేష్ బాబు ఆధ్వర్యంలో దసరా నవరాత్రుల ఉత్సవ కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం మాజీ ఎంపీ పోతుగంటి రాములు శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి మాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరు దైవభక్తి కలిగి ఉండాలని నవరాత్రులు పూజలు అందుకుంటున్న దుర్గామాత ఆశీస్సులు సమాజంలోని ప్రతిఒక్కరిపై ఉండాలని ఆకాంక్షించారు. దైవభక్తి మనస్సుకు ప్రశాంతత చేకూరుస్తుందని శక్తి స్వరూపిణి శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దర్శనం లభించడం ఆనందదాయకమని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. అనంతరం నవరాత్రుల ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా విచ్చేసిన వారిని శాలువాలతో ఘనంగా సత్కరించి అమ్మవారి ఫోటోను బహుకరించినట్లు శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయ ఫౌండర్ చైర్మన్ జూలూరి రమేష్ బాబు అందించారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మాజీ జెడ్పీటీసీ పోతుగంటి భరత్ ప్రసాద్,నాగర్ కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు ఆకుతోట రాజశేఖర్, కార్యదర్శి ముష్టిపల్లి స్వామి,ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కల్మిచర్ల గోపాల్,కార్యదర్శులు నారాయణరాజు,పానుగంటి నవీన్,కోశాధికారులు గుబ్బకిషన్,వాస మనీష్, ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షుడు గంధం ప్రసాద్,పట్టణ అధ్యక్షుడు వాస శేఖర్,సభ్యులు చిగుళ్లపల్లి శ్రీధర్,గంప శీను,సంబు ముత్యాలు, అప్పాయిపల్లి శ్రీను,గుగ్గిల శంకర్,పాలుట్ల జంగయ్య, మహిళా సంఘం అధ్యక్షురాలు గోవింద మౌనిక,కల్మిచర్ల స్వాతి,లతో పాటు భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారులు తమ వివరాలను వెంటనే వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోండి

### అప్పటి మిడ్జిల్ JAC కన్వీనర్ వాద్యాల విజయ్ కుమార్

### ప్రాణాలకు తెగించి పోరాడిన వారికి సముచిత గుర్తింపు

### సీఎం నిర్ణయం అభినందనీయం



మహబూబ్ నగర్ ,మిడ్జిల్ అక్టోబర్ 15(మనం న్యూస్) : తెలంగాణ మలిదశ ఉద్యమంలో ప్రాణాలను లెక్కచేయకుండా, లాఠీచార్జీలు, అరెస్టులు, జైలు శిక్షలను ఎదుర్కొంటూ ప్రాణాలకు తెగించి పోరాడిన ఉద్యమకారులకు తగిన గుర్తింపునిచ్చేలా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చరిత్రాత్మకమని ఉమ్మడి మిడ్జిల్ మండల జేఏసీ కన్వీనర్ వాద్యాల విజయ్ కుమార్ పేర్కొన్నారు. ఉద్యమం కోసం సర్వస్వం త్యాగం చేసిన పోరాట యోధుల వివరాలను ప్రత్యేక వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాలని ప్రభుత్వం సూచించడం ఎంతో ఆనందదాయకమని ఆయన తెలిపారు. నాటి ఉద్యమ చరిత్రలో ప్రతి క్షణం ప్రత్యక్షంగా పాల్గొని, అణిచివేతలను ఎదుర్కొన్న ప్రతి ఒక్కరికి ఈ నిర్ణయం ద్వారా సముచిత న్యాయం జరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

**పార్టీలకు అతీతంగా ఉద్యమకారుల భారీ సమావేశం**

తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని భవిష్యత్తు తరాలకు అందించడంతో పాటు, నాటి ఉద్యమ సహచరులందరినీ ఒక్కతాటిపైకి తెచ్చేందుకు త్వరలోనే పార్టీలకు అతీతంగా ఉమ్మడి మిడ్జిల్ మండలానికి చెందిన పూర్వ ఉద్యమ నాయకులు, కార్యకర్తలతో ఒక భారీ సమావేశం నిర్వహించనున్నట్లు వాద్యాల విజయ్ కుమార్ ప్రకటించారు. అర్హులైన ఉద్యమకారులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, తమ వివరాలను వెంటనే ఆన్‌లైన్ వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు.

# తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపునకు మరో ముందడుగు!

### సీఎం ప్రజావాణి ద్వారా దరఖాస్తులకు అవకాశం

### ఉద్యమకారుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలి

### టీజేఏసీ నాయకుడు శ్రీనివాస్



GOVERNMENT OF TELANGANA
GENERAL ADMINISTRATION (POLL.C) DEPARTMENT

U.O.Note.No.6812/Poll.C/A2/2026 Dt:13.10.2026

Sub: G.A. (Poll.C) Dept. – Receive Online Applications from Telangana Udyamakaarulu include in the existing Online Portal in C.M Prajavani – Reg.

Ref: 1. G.O.Rt.No.679, G.A (Cabinet) Dept., Dated: 15.05.2026.
2. Application received from K. Keshava Rao, Advisor to Government (PR & Edu.) & The Chairman, Telangana Udyamakaarula Committee, Dated: 18.09.2026.

<<o>>

A Copy of the Letter received from Dr. K. Keshava Rao, Advisor to Government (PR & Edu.) & the Chairman, Telangana Udyamakaarula Committee is enclosed herewith.

2. The Secretary to Government, Planning Department, is requested to create a provision in the existing Online Website Portal to receive the Applications from the Telangana Udyamakaarulu right from Mandal level to State level. The last date for receiving such applications shall be one month from the date of going live of the module.

3. The application is enclosed herewith, in the application form columns 1 to 10 are common fields, while the remaining columns are for uploading the relevant documents.

4. The matter may be treated as most urgent.

SANJAY JAJU



REPRESENTATION

To
The Hon'ble Sri Mallu Bhatti Vikramarka Garu
Deputy Chief Minister
Government Of Telangana

We Hope That The Government Will Take Immediate And Appropriate Action In This Regard.

Thanking You.

Yours Faithfully,

అచ్చంపేట, అక్టోబర్ 14 (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారులకు గుర్తింపు కల్పించడం, వారి సమస్యలను పరిష్కరించడం దిశగా మరో ముందడుగు పడిందని తెలంగాణ ఫ్రీడమ్ ఫైటర్, టీజేఏసీ నాయకుడు శ్రీనివాస్ తెలిపారు. అర్హులైన ఉద్యమకారులకు న్యాయం చేయాలని కోరుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సహకారంతో వినతిపత్రం అందజేసినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులు ఎదుర్కొంటున్న సమస్యలను వినతిపత్రంలో వివరించి, వారి గుర్తింపు ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని కోరినట్లు తెలిపారు. దీనిపై ప్రభుత్వం స్పందించి, సీఎం ప్రజావాణి ద్వారా దరఖాస్తులు చేసుకునేందుకు అవకాశం కల్పించే అంశంపై ఉన్నతాధికారుల ద్వారా చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజీవ్ జాజు జారీ చేసిన యు.ఓ. నోట్ నంబర్ 6812/Pol.C/A2/2026, తేదీ 13-10-2026 ద్వారా సంబంధిత చర్యలు చేపట్టినట్లు వివరించారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారులకు తగిన గుర్తింపు కల్పించడంతో పాటు, అర్హులకు ప్రభుత్వ సంక్షేమ ప్రయోజనాలు అందించాలని శ్రీనివాస్ కోరారు. దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను సులభతరం చేసి, పారదర్శకంగా అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. దరఖాస్తు చేసుకునే ప్రతి అర్హుడికి న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు. ఉద్యమకారుల సమస్యల పరిష్కారానికి స్పందించి, దరఖాస్తుల ప్రక్రియకు అవకాశం కల్పించే దిశగా చర్యలు చేపట్టిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణతో పాటు సంబంధిత అధికారులకు శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యమకారులకు గుర్తింపు కల్పించే ప్రక్రియను వేగవంతం చేసి, వారి దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు జక్క కిష్టయ్య, నాసరయ్య, విజయమోహన్ తదితరులు పాల్గొని తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం చేయాలని కోరారు.

# అల్వాలలో దళిత మహిళల పట్ల కులవివక్ష తగదు

### మహనీయుల ఉత్సవ కమిటీ సభ్యులు గంధం నాగరాజు

పెద్దమందడి, అక్టోబర్ 16 (మనం ప్రతినిధి) : వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం అల్వాల గ్రామంలో దళితుల పట్ల జరిగిన కులవివక్ష ఘటనపై సర్వత్రా ఆగ్రహం వ్యక్తమవుతోంది. దేవాలయాలు సమానత్వానికి ప్రతీకలు కావాలే తప్ప వివక్షకు వేదికలు కాకూడదని వీరాా నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. అల్వాల గ్రామంలో దుర్గామాత అన్నదాన కార్యక్రమానికి అందరూ రావచ్చని బుధవారం మైక్ లో ప్రకటించడంతో, ఎస్సీ మాదిగ కాలనీకి చెందిన 10 నుంచి 15 మంది మహిళలు, గ్రామస్తులు అన్నప్రసాదం కోసం వెళ్లారు. అయితే అక్కడ బండి మన్నెమ్మ అనే మహిళ కులం పేరుతో దూషిస్తూ, అన్నం తినడానికి రావద్దంటూ అవమానించిందని బాధితులు ఆరోపిస్తున్నారు. దీంతో మనస్తాపానికి గురైన మహిళలు భోజనం చేయకుండానే వెనుదిరిగారు. అక్కడ ఉన్న నిర్వాహకులు సైతం పట్టించుకోకపోవడం మరింత బాధాకరమన్నారు.

**ఇది రాజ్యాంగ విరుద్ధం - చర్యలు తీసుకోవాలి**

ఈ ఘటనపై మహనీయుల ఉత్సవ కమిటీ చైర్మన్ గంధం నాగరాజు మాదిగ, వీరాా పెద్దమందడి మండల ఇంచార్జి వెంకట్ రాములు మాదిగ స్పందిస్తూ... కులం పేరుతో దూషించడం, అంటరానితనాన్ని చూపడం రాజ్యాంగ విరుద్ధం, మానవత్వానికి మచ్చ అన్నారు. ఆలయాల వద్ద ఇలాంటి వివక్ష చూపడం సహించరానిదని, బాధ్యులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా అధికారులు, పోలీసు యంత్రాంగం వెంటనే స్పందించి బాధితులకు న్యాయం చేయాలన్నారు.

**దళితుల ఆత్మగౌరవాన్ని కాపాడాలి**

దళితులు అంటే అంటరానివారు కాదు.. ఈ దేశ పౌరులు, సమాన హక్కులు కలిగిన బిడ్డలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా గ్రామంలో అవగాహన కల్పించాలని కోరారు. కులవివక్షకు వ్యతిరేకంగా అందరూ పోరాడి సమానత్వాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వీరాా సీనియర్ నాయకులు జి. చెన్నయ్య మాదిగ, ఎం. కొండన్న మాదిగ, ఎం. నాగరాజు మాదిగ, జి. రాజు మాదిగ, బి. నాగరాజు మాదిగ, ఎస్. మోహన్ మాదిగ, ఎస్. విజయ్, మాన్యం మాదిగ, ఎస్. సురేష్ మాదిగ, ఎస్. రాజశేఖర్ మాదిగ, ఎస్. రాజ మహేందర్ మాదిగ, ఎస్. ఉమేష్ మాదిగ, ఎం. అశోక్ మాదిగ, ఎం. నరేష్ మాదిగ, జి. మహేష్ మాదిగ, ఏ. సత్యనారాయణ మాదిగ, ఎస్. రాములు మాదిగ, బి. హేమంత్ మాదిగ, ఎస్. మైబు మాదిగ, ఎం. మైబు మాదిగ తదితరులు పాల్గొన్నారు.



# అచ్చంపేటలో నల్లమల మహా బతుకమ్మ-2026కు సన్నాహాలు

### మహిళలందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలి

### ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పిలుపు



అచ్చంపేట, అక్టోబర్ 15 (మనం న్యూస్): తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను అచ్చంపేటలో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు టీపీసీసీ ఉపాధ్యక్షుడు, డీసీసీ అధ్యక్షుడు, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ తెలిపారు. ఈ నెల 18వ తేదీ ఆదివారం అచ్చంపేట పట్టణంలోని ఐ లవ్ అచ్చంపేట పార్కు వద్ద నిర్వహించనున్న నల్లమల మహా బతుకమ్మ--2026 వేడుకల ఏర్పాట్లపై గురువారం అంబేద్కర్ ప్రజాభవన్ (ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం)లో మెప్మా, ఆర్‌పీఎస్ ప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బతుకమ్మ వేడుకల నిర్వహణ, మహిళల భాగస్వామ్యం, కార్యక్రమ ఏర్పాట్లు తదితర అంశాలపై చర్చించారు. వేడుకలను విజయవంతంగా నిర్వహించేందుకు సంబంధిత ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే బతుకమ్మ పండుగను మహిళలందరి భాగస్వామ్యంతో అంగరంగ వైభవంగా నిర్వహించాలని అన్నారు. మన సంస్కృతి మన గౌరవం.. బతుకమ్మ మన తెలంగాణ ఆత్మగౌరవం అని పేర్కొన్న ఎమ్మెల్యే, పూల పండుగ బతుకమ్మ తెలంగాణ ఆడపడుచుల ఐక్యతకు, సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. తరతరాలుగా వస్తున్న సంప్రదాయాలను కాపాడుకుంటూ, భావితరాలకు మన సంస్కృతిని అందించేందుకు ఇలాంటి వేడుకలు దోహదపడతాయని పేర్కొన్నారు. అచ్చంపేట నియోజకవర్గంలోని మహిళలు, ఆడపడుచులందరికీ నల్లమల మహా బతుకమ్మ--2026 వేడుకలకు హృదయపూర్వక ఆహ్వానం పలికారు. మహిళలందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని బతుకమ్మలను పేర్చి, ఆటపాటలతో వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని కోరారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయ వైభవాన్ని చాటుతూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ నెల 18వ తేదీ ఆదివారం అచ్చంపేట పట్టణంలోని ఐ లవ్ అచ్చంపేట పార్కు వద్ద నిర్వహించనున్న నల్లమల మహా బతుకమ్మ--2026 వేడుకల్లో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని పూల పండుగను విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.



# జర్నలిస్ట్ శేఖర్‌పై థర్డ్ డిగ్రీ ప్రయోగించిన ఎస్ఐపై చర్యలు తీసుకోవాలి

### జర్నలిస్టుల కలం గొంతు నొక్కితే సహించేది లేదు

### పి.వెంకటస్వామి టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి



నాగర్‌కర్నూల్ మనం న్యూస్, (అక్టోబర్ 15:) జర్నలిస్ట్ పోత్తూరు శేఖర్‌పై థర్డ్ డిగ్రీ ప్రయోగించినట్లు వచ్చిన ఆరోపణల పై సమగ్ర విచారణ జరిపి,ఆరోపణలు ఎదుర్కొంటున్న గంభీరావుపేట ఎస్ఐ శ్రీకాంత్‌పై చట్టప్రకారం చర్యలు తీసుకో వాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజెఎఫ్) నాగర్‌కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.వెంకటస్వామి డిమాండ్ చేశారు.జర్నలిస్టులపై దాడులు ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని, ప్రజల పక్షాన ప్రశ్నించే కలాన్ని అణచివేయడం సహించేది లేదని గురువారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

#### జర్నలిస్టులపై థర్డ్ డిగ్రీ ప్రయోగించినట్లు ఆరోపణలు

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేటకు చెందిన ఇద్దరు రైతుల వ్యవహారంలో భాగంగా, కరీంనగర్‌లో నివసిస్తూ 'ఏక్ దమ్ న్యూస్' ఈ-పత్రికను నిర్వహిస్తున్న నూకలమర్రి గ్రామానికి చెందిన జర్నలిస్ట్ పోత్తూరు శేఖర్‌తో పాటు మరో జర్నలిస్ట్ సంపత్‌ను గంభీరావుపేట పోలీసులు తీసుకెళ్లినట్లు సమాచారం.ఈ క్రమంలో ఎస్ఐ శ్రీకాంత్ ఇద్దరు జర్నలిస్టులపై థర్డ్ డిగ్రీ ప్రయోగించినట్లు ఆరోపణలు వెలువడ్డాయి.అనంతరం వారిని న్యాయస్థానంలో హాజరుపరచగా వారి శరీరాలపై గాయాలను గమనించిన న్యాయమూర్తి వాంగ్మూలాలను నమోదు చేసుకున్నట్లు సమాచారం. వారిని రిమాండ్‌కు పంపకుండా ఆసుపత్రికి తరలించాలని ఆదేశించినట్లు తెలిసింది. ప్రస్తుతం ఇద్దరూ కరీంనగర్ సివిల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు సమాచారం.

#### జర్నలిస్టులకు రక్షణ కల్పించాలి

విధి నిర్వహణలో ఉన్న జర్నలిస్టులపై దాడులకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకునేలా ప్రత్యేక రక్షణ చట్టాలను తీసుకురావాలని వెంకటస్వామి ప్రభుత్వాన్ని కోరారు.జర్నలిస్టులు నిర్భయంగా విధులు నిర్వహించే వాతావరణాన్ని కల్పించాలని, శేఖర్ ఘటనపై నిష్పక్షపాత విచారణ జరిపి,ఆరోపణలు నిజమని తేలితే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ఫోర్ సీజన్స్ రెస్టారెంట్‌లో అపరిశుభ్రత కలకలం!

### ఫ్రిజ్‌లో ఎక్కువకాలం నిల్వ ఉంచిన మాంసం!

### ప్రజారోగ్యంతో చెలగాటమాడితే సహించేది లేదు

### 48 గంటల్లో లోపాలు సరిచేయాలి: జడ్చర్ల మున్సిపాలిటీ

మహబూబ్ నగర్, మిడ్జిల్,అక్టోబర్ 15 (మనం న్యూస్) : ప్రజలకు రుచికరమైన ఆహారం అందించాల్సిన రెస్టారెంట్లలో పరిశుభ్రతకు పెద్దపీట వేయాల్సింది పోయి, అపరిశుభ్ర వాతావరణంలో ఆహార పదార్థాల నిర్వహణ సాగితే పరిస్థితి ఎంత ప్రమాదకరంగా మారుతుందో జడ్చర్లలోని ఓ రెస్టారెంట్‌లో మున్సిపల్ అధికారుల తనిఖీలు వెలుగులోకి తెచ్చాయి. వినియోగదారులకు సురక్షితమైన ఆహారం అందించాల్సిన బాధ్యతను విస్మరిస్తే ప్రజారోగ్యానికి ముప్పు తప్పదన్న విషయాన్ని ఈ తనిఖీలు మరోసారి గుర్తుచేశాయి. జడ్చర్ల పట్టణంలోని కర్నూల్ రోడ్, జాతీయ రహదారి ఎన్‌హెచ్‌-44 వద్ద ఉన్న ఫోర్ సీజన్స్ రెస్టారెంట్ అండ్ మండిలో గురువారం మున్సిపల్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో వంటగది అపరిశుభ్రత, మురుగునీటి సమస్య, ఆహార పదార్థాల నిల్వలో లోపాలు, ఆహారంలో అవాంఛిత పదార్థాలు, గడువు ముగిసిన ఆహార ఉత్పత్తులు, రిఫ్రిజిరేటర్‌లో ఎక్కువకాలం నిల్వ ఉంచిన మాంసం వంటి అంశాలను గుర్తించినట్లు మున్సిపాలిటీ విడుదల చేసిన ప్రకటన వెల్లడించింది.

#### వంటగదిలో లోపాలు.. వినియోగదారుల ఆరోగ్యంపై ఆందోళన!

హోటల్‌కు వెళ్లే వినియోగదారులు తాము చెల్లించే డబ్బుకు తగిన ఆహార నాణ్యతతో పాటు పరిశుభ్రత, భద్రత కూడా ఆశిస్తారు. అయితే, వంటగదిలో అపరిశుభ్రత, మురుగునీటి సమస్యలు, ఆహార పదార్థాల నిల్వలో నిర్లక్ష్యం వంటి లోపాలు బయటపడటం ఆహార భద్రతపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. ముఖ్యంగా గడువు ముగిసిన ఆహార పదార్థాలు, వినియోగానికి అనర్హమైనవిగా



గుర్తించిన పదార్థాలు, ఎక్కువకాలం నిల్వ ఉంచిన మాంసం వంటి అంశాలను అధికారులు గుర్తించడం తీవ్రంగా పరిగణించాల్సిన విషయం. ఆహారం తయారుచేసే ప్రదేశంలో పరిశుభ్రత పాటించకపోవడం, పదార్థాలను సరైన పద్ధతిలో నిల్వ చేయకపోవడం వినియోగదారుల ఆరోగ్యానికి ముప్పు కలిగించే అవకాశముంది. రుచికి ప్రాధాన్యమిచ్చి ఆరోగ్య భద్రతను విస్మరిస్తే ఎలా? ప్రజలకు ఆహారం అందించే వ్యాపార సంస్థలు ఈ ప్రశ్నకు బాధ్యతాయుతంగా సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది.

#### గడువు ముగిసిన పదార్థాల తొలగింపు.. అధికారుల చర్యలు

తనిఖీల సందర్భంగా ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని గడువు ముగిసిన ఆహార పదార్థాలు, వినియోగానికి అనర్హమైనవిగా గుర్తించిన పదార్థాలను మున్సిపల్ సిబ్బంది తొలగించి పారవేసినట్లు అధికారులు తెలిపారు. రెస్టారెంట్‌లో గుర్తించిన లోపాలను తక్షణమే సరిదిద్దాలని యాజమాన్యానికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. వంటగదిని పూర్తిగా శుభ్రపరచడం, డ్రైనేజీ సమస్యలను పరిష్కరించడం, ఆహార పదార్థాలను పరిశుభ్రమైన పరిస్థితుల్లో నిల్వ చేయడం, గడువు ముగిసిన ఉత్పత్తులను తొలగించడం వంటి చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

#### 48 గంటల గడువు.. లోపాలు సరిచేయకపోతే తదుపరి చర్యలు!

ఫోర్ సీజన్స్ రెస్టారెంట్ యాజమాన్యానికి మున్సిపల్ అధికారులు నోటీసు జారీ చేశారు. గుర్తించిన లోపాలను సరిదిద్ది, తీసుకున్న చర్యలకు సంబంధించిన అమలు నివేదికను 48 గంటల్లోగా సమర్పించాలని ఆదేశించారు. అంతేకాకుండా, నోటీసులో పేర్కొన్న రూ.10,000 జరిమానాకు సంబంధించి వర్తించే చట్టపరమైన నిబంధనల ప్రకారం చర్యలు నిర్ధారించనున్నట్లు మున్సిపాలిటీ ప్రకటనలో పేర్కొంది. నిర్దేశించిన గడువులో లోపాలను సరిచేయకపోయినా, తిరిగి నిబంధనలను ఉల్లంఘించినా చట్టప్రకారం తదుపరి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసింది.

#### ఆహార భద్రతా నిబంధనలు తప్పనిసరి

ఆహార వ్యాపార సంస్థలు ఆహార భద్రత, పరిశుభ్రతకు సంబంధించిన వర్తించే నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని మున్సిపల్ అధికారులు సూచించారు. ముఖ్యంగా ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ యాక్ట్, 2006తో పాటు భారత ఆహార భద్రత, ప్రమాణాల ప్రాధికార సంస్థ (ఫ్రీూూూ×) నిర్దేశించిన వర్తించే ప్రమాణాలకు అనుగుణంగా ఆహారాన్ని తయారుచేయడం, నిల్వ చేయడం, వినియోగదారులకు అందించడం అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఆహార పదార్థాల గడువు, నిల్వ ఉష్ణోగ్రతలు, వంటగది పరిశుభ్రత, మురుగునీటి



## వంటగదిలో మురుగునీరు.. గడువు ముగిసిన ఆహార పదార్థాలు

పారుదల, ఆహారాన్ని కలుషితం కాకుండా కాపాడే విధానాలపై హోటల్ యాజమాన్యాలు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.

#### తనిఖీలు కొనసాగుతాయి.. నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు!

ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ గిరీష్ మాట్లాడుతూ, హోటళ్లు, రెస్టారెంట్లు పరిశుభ్రత, సురక్షిత ఆహార నిర్వహణ, సరైన నిల్వ పద్ధతులను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. ప్రజారోగ్య పరిరక్షణలో రాజీ పడే ప్రసక్తే లేదని, మున్సిపాలిటీ పరిధిలోని ఆహార వ్యాపార సంస్థల్లో తనిఖీలు కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ తనిఖీల్లో మున్సిపల్ కమిషనర్ గిరీష్‌తో పాటు శానిటరీ ఇన్‌స్పెక్టర్ శివశంకర్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

#### ప్రజారోగ్యమే ప్రథమ ప్రాధాన్యం కావాలి!

హోటళ్లు, రెస్టారెంట్లు కేవలం వ్యాపార కేంద్రాలు మాత్రమే కాదు.. ప్రతిరోజూ వందలాది మంది ప్రజలు ఆహారం తీసుకునే ప్రదేశాలు. అందువల్ల పరిశుభ్రత విషయంలో నిర్లక్ష్యం వహించడం చిన్నపాటి తప్పిదంగా భావించడానికి వీల్లేదు. వినియోగదారుల ఆరోగ్యానికి భరోసా కల్పించడం ప్రతి ఆహార వ్యాపార సంస్థ బాధ్యత. జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని హోటళ్లు, రెస్టారెంట్ల యాజమాన్యాలు ఇప్పటికైనా అప్రమత్తమై పరిశుభ్రత ప్రమాణాలను పాటించాలని, ప్రజలకు నాణ్యమైన, సురక్షితమైన ఆహారాన్ని అందించాలని మున్సిపాలిటీ విజ్ఞప్తి చేసింది. ప్రజలకు అందించే ప్రతి ఆహార పదార్థంలో నాణ్యత ఉండాలి.. ప్రతి వంటగదిలో పరిశుభ్రత ఉండాలి.. ప్రతి వ్యాపార సంస్థలో బాధ్యత కనిపించాలి. ప్రజారోగ్యాన్ని నిర్లక్ష్యం చేసే ధోరణికి అడ్డుకట్ట వేయడంలో అధికారుల తనిఖీలు నిరంతరం కొనసాగాల్సిన అవసరం ఉంది.

# శాపంగా మారిన చిట్టీల వ్యాపారం!

**కోటిన్నర అప్పుల ఊబిలో మధ్యతరగతి దంపతులు..**

**ప్రేమ్‌నగర్‌లో విషాదాంతం!**

**పిల్లలను ప్రయోజకులుగా తీర్చిదిద్దారు..**

**జీవితంలో స్థిరపడ్డారనుకున్న వేళ విధి వెక్కిరించింది!**

**చిట్టీలు ఎత్తుకున్నవారు వాయిదాలు కట్టలేదు..**

**నమ్మి అప్పులిచ్చినవారూ ముఖం చాటేశారు!**

**అప్పుల ఒత్తిడి.. ఆర్థిక సంక్షోభం.. చివరకు రెండు ప్రాణాలు బలి!**

మహబూబ్‌నగర్, మిడ్జిల్ అక్టోబర్ 15 (మనం న్యూస్) : కష్టపడి సంపాదించారు.. రెక్కలు ముక్కలు చేసుకుని పిల్లలను పెంచారు.. ఉన్నంతలోనే కుటుంబాన్ని గట్టెక్కించారు.. కుమారుడిని ఉన్నత చదువులు చదివించి సాఫ్ట్‌వేర్ ఉద్యోగంలో స్థిరపడేలా చేశారు.. కుమార్తెకు ఘనంగా వివాహం జరిపించారు. ఇక జీవితంలో మిగిలిన రోజులను ప్రశాంతంగా గడపవచ్చని ఆశించారు. జీవనోపాధి కోసం ఇంటి వద్దే చిన్న కిరాణా దుకాణం ఏర్పాటు చేసుకుని, తమకు తెలిసిన చిట్టీల వ్యాపారాన్ని కూడా కొనసాగించారు. కానీ అదే చిట్టీల వ్యాపారం వారి పాలిట పెను భారంగా మారింది. నమ్మినవారి నుంచి రావాల్సిన డబ్బులు చేతికి అందకపోవడం.. చిట్టీలు వేసినవారికి చెల్లించాల్సిన సొమ్ము పెరిగిపోవడం.. అప్పుల ఒత్తిడి రోజురోజుకూ అధికమవడంతో ఆ దంపతుల జీవితం విషాదాంతమైంది. మహబూబ్‌నగర్ జిల్లా ప్రేమ్‌నగర్‌కు చెందిన శ్రీనివాసులు, జ్యోతి దంపతులు ఆర్థిక ఇబ్బందులతో మనస్తాపానికి గురై బలవన్మరణానికి పాల్పడిన ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది. కుటుంబ బాధ్యతలను దాదాపుగా పూర్తి చేసుకుని, ప్రశాంతమైన జీవితం గడపాల్సిన దశలో వారు మృత్యువాత పడటం పలువురిని కలచివేసింది.

**చిన్న దుకాణం.. పెద్ద ఆశలు.. చివరకు పెనుభారం!**

మధ్యతరగతి కుటుంబాలకు చిన్న వ్యాపారమే జీవనాధారం. ఉన్న కొద్దిపాటి పెట్టుబడితో వ్యాపారం ప్రారంభించి, వచ్చిన ఆదాయంతో కుటుంబాన్ని నెట్టుకురావడం చాలామందికి అలవాటే. శ్రీనివాసులు, జ్యోతి దంపతులు కూడా



అదే బాటలో నడిచారు. ఇంటి వద్ద కిరాణా దుకాణం నిర్వహిస్తూ, దానికి అనుబంధంగా ప్రైవేటు చిట్టీల వ్యాపారం చేపట్టారు. చిట్టీల వ్యాపారం ద్వారా కొంత ఆదాయం సమకూరుతుందని, భవిష్యత్తులో ఆర్థికంగా మరింత స్థిరపడవచ్చని ఆశించారు. అయితే చిట్టీల నిర్వహణలో లెక్కలు తారుమారైతే పరిస్థితి ఎంత ప్రమాదకరంగా మారుతుందో వారి జీవితంలో ఎదురైన పరిణామాలు స్పష్టం చేస్తున్నాయి. చిట్టీ ఎత్తుకున్నవారు నిర్ణీత సమయానికి వాయిదాలు చెల్లించకపోతే నిర్వాహకులపై ఆర్థిక భారం పడుతుంది. ఒకరిద్దరు చెల్లింపులు నిలిపివేసినా, అనేక చిట్టీలు ఒకేసారి నిర్వహిస్తున్నప్పుడు సమస్య మరింత తీవ్రమవుతుంది. చేతిలో డబ్బు లేకపోయినా చిట్టీ సభ్యులకు చెల్లించాల్సిన బాధ్యత మాత్రం నిర్వాహకులపైనే ఉంటుంది. ఈ పరిస్థితి శ్రీనివాసులు, జ్యోతి దంపతులకు తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని తెచ్చిపెట్టినట్లు ప్రాథమిక వివరాలు సూచిస్తున్నాయి.

**కోటిన్నర రూపాయల అప్పు.. కుదేలైన కుటుంబ ఆర్థిక పరిస్థితి!**

చిట్టీలు ఎత్తుకున్న కొందరు వాయిదాలు చెల్లించకపోవడంతో దంపతులకు రావాల్సిన సొమ్ము నిలిచిపోయింది. మరోవైపు చిట్టీల ద్వారా సమకూరిన డబ్బును బంధువులకు వడ్డీకి ఇచ్చినట్లు సమాచారం. అయితే అక్కడి నుంచి కూడా ఆశించిన విధంగా డబ్బు తిరిగి రాకపోవడంతో పరిస్థితి మరింత క్లిష్టంగా మారింది. ఇలా ఒకవైపు చిట్టీ సభ్యులకు చెల్లించాల్సిన సొమ్ము, మరోవైపు తిరిగి వసూలు కాని అప్పులు.. వెరసి దంపతులు దాదాపు రూ.1.50 కోట్ల ఆర్థిక భారంలో చిక్కుకున్నట్లు సమాచారం. స్థానికంగా అందిన వివరాల ప్రకారం, వారి వద్ద చిట్టీలు వేసిన వారికి సుమారు రూ.60 లక్షల నుంచి రూ.70 లక్షల వరకు రావాల్సి ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ఈ మొత్తాలకు సంబంధించి పూర్తి వివరాలు, లావాదేవీల స్వరూపం, అప్పుల వాస్తవ పరిస్థితి అధికారిక దర్యాప్తులో నిర్ధారణ కావాల్సి ఉంది.

**నమ్మకమే పెట్టుబడిగా సాగిన వ్యాపారం.. అదే బలహీనతగా మారిందా?**

ప్రైవేటు చిట్టీల వ్యాపారంలో వ్యక్తిగత పరిచయాలు, పరస్పర నమ్మకం కీలక పాత్ర పోషిస్తాయి. బంధువులు, స్నేహితులు, పరిచయస్తుల మధ్య జరిగే ఆర్థిక లావాదేవీల్లో రాతపూర్వక ఒప్పందాలు, సరైన లెక్కలు, చట్టపరమైన రక్షణ లేకపోతే వివాదాలు తలెత్తే ప్రమాదం ఉంది. శ్రీనివాసులు, జ్యోతి దంపతుల విషయంలోనూ వసూలు కావాల్సిన సొమ్ము నిలిచిపోవడం, చెల్లింపుల ఒత్తిడి పెరగడం వంటి పరిణామాలు వారి పరిస్థితిని మరింత దిగజార్చినట్లు కథనంలో పేర్కొన్న వివరాలు సూచిస్తున్నాయి. కానీ ఈ విషాదాన్ని కేవలం అప్పుల లెక్కలతోనే కొలవలేం. జీవితాంతం శ్రమించి కుటుంబాన్ని నిలబెట్టుకున్న ఇద్దరు వ్యక్తులు తీవ్రమైన ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొన్నారన్న అంశం సమాజాన్ని ఆలోచింపజేయాలి. అప్పులు, నష్టాలు, ఆర్థిక వివాదాలు ఎంతటి క్లిష్ట పరిస్థితులను సృష్టించినా వాటికి పరిష్కార మార్గాలు వెతకడం, బాధితులకు అండగా నిలవడం ఎంతో అవసరం.

**చట్టబద్ధమైన చిట్టీ నిర్వహణే రక్షణ.. పోలీసుల హెచ్చరిక!**

ఈ ఘటనపై స్పందించిన మహబూబ్‌నగర్ టూటౌన్ సీఐ ఏజాజుద్దీన్, ప్రైవేటు చిట్టీల నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని సూచించినట్లు సమాచారం. చిట్టీలు ఎత్తుకున్నవారు వాయిదాలు చెల్లించకపోవడం, మరోవైపు చిట్టీ సభ్యులు తమ డబ్బులు అడగడంతో దంపతులు తీవ్ర ఒత్తిడికి గురయ్యారని ఆయన పేర్కొన్నట్లు కథనంలో వెల్లడించారు. రిజిస్ట్రేషన్‌తో చట్టబద్ధంగా నిర్వహించే చిట్టీలకు, సరైన నమోదు లేకుండా నిర్వహించే చిట్టీలకు మధ్య కీలకమైన వ్యత్యాసాలు ఉంటాయని, చట్టపరమైన నిబంధనలను పాటించకుండా వ్యాపారం నిర్వహించడం ప్రమాదకరమని హెచ్చరించారు. చిట్టీల్లో డబ్బులు పెట్టే ముందు నిర్వాహకుల విశ్వసనీయతను మాత్రమే కాకుండా, చట్టబద్ధతను కూడా పరిశీలించాలని నిపుణులు సూచిస్తున్నారు. లావాదేవీలకు సంబంధించిన రశీదులు, ఒప్పందాలు, చెల్లింపుల రికార్డులు భద్రపరచుకోవడం ముఖ్యం. పెద్ద మొత్తాల్లో అప్పులు ఇవ్వడం లేదా వసూలు కాని సొమ్ముపై ఆధారపడి కొత్త ఆర్థిక బాధ్యతలు తీసుకోవడం మరిన్ని సమస్యలకు దారితీయవచ్చు.

**కుటుంబాన్ని నిలబెట్టిన చేతులే.. ఒత్తిడిలో ఆగిపోయిన విషాదం!**

పిల్లలను ప్రయోజకులుగా తీర్చిదిద్దిన తల్లిదండ్రులు.. తమ జీవితంలో కాస్త విశ్రాంతి తీసుకోవాల్సిన సమయంలో ఇలాంటి విషాదానికి గురికావడం హృదయవిదారకం. కుమారుడు ఉద్యోగంలో స్థిరపడటం, కుమార్తె వివాహం జరగడంతో కుటుంబ బాధ్యతలు చాలావరకు పూర్తయ్యాయని భావించిన దంపతులు.. ఆర్థిక సంక్షోభం నుంచి బయటపడే మార్గం కనిపించక తీవ్ర మనస్తాపానికి గురైనట్లు కథనంలో పేర్కొన్నారు. అయితే ఈ ఘటనకు దారితీసిన పూర్తి పరిణామాలు, ఆర్థిక లావాదేవీలు, ఇతర పరిస్థితులపై అధికారిక దర్యాప్తు ద్వారా మరింత స్పష్టత రావాల్సి ఉంది.

**చివరగా ఒక్కటే సందేశం.. అప్పులు అంతం కాదు!**

శ్రీనివాసులు, జ్యోతి దంపతుల విషాదం ప్రైవేటు చిట్టీల వ్యాపారంలో ఉన్న ఆర్థిక ప్రమాదాలను మరోసారి గుర్తుచేస్తోంది. చిట్టీ వ్యాపారం నిర్వహించేవారైనా, అందులో డబ్బులు పెట్టేవారైనా చట్టబద్ధమైన పద్ధతులను పాటించడం, ఆర్థిక సామర్థ్యానికి మించి బాధ్యతలు తీసుకోకపోవడం అత్యంత ముఖ్యం. అదే సమయంలో అప్పులు, వ్యాపార నష్టాలు, ఆర్థిక వివాదాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నవారు సమస్యను ఒంటరిగా భరించకుండా కుటుంబ సభ్యులు, నమ్మకమైన వ్యక్తులు, న్యాయ నిపుణులు లేదా సంబంధిత అధికారుల సహాయం తీసుకోవాలి. ఆర్థిక నష్టం నుంచి కోలుకోవడానికి మార్గాలు ఉండవచ్చు.. కానీ ప్రాణనష్టం మాత్రం తిరిగి పూడ్చలేనిది. ఈ విషాదం ఒక కుటుంబానికే పరిమితం కాకూడదు.. చిట్టీల వ్యాపారంలో జాగ్రత్తలు, ఆర్థిక సమస్యల్లో బాధితులకు అండ, కష్టకాలంలో మానవీయ స్పందన ఎంత అవసరమో సమాజం గుర్తించాలి.

---

# ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును కాపాడుకోవాలి

**బీజేపీ చారకొండ మండల ఉపాధ్యక్షుడు శ్రీకాంత్**

చారకొండ,అక్టోబర్15(మనం న్యూస్) : మండలంలోని ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును కాపాడుకోవాలని చారకొండ బిజెపి మండల ఉపాధ్యక్షుడు కామోజీ శ్రీకాంత్ అన్నారు.చారకొండ మండలంలోని వివిధ గ్రామాలలో బూతుల పరిధిలోని ఓటర్లందరికి ఈ నెల చివరి వరకు ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా స్పెషల్ డ్రైవ్ ప్రోగ్రాం బిఎల్వోలు మండలంలోని అన్నీ గ్రామాల్లో వివిధ వార్డులలో అందుబాటులో ఉంటారు.కావున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని గురువారం బీజేపీ మండల ఉపాధ్యక్షుడు కామోజీ శ్రీకాంత్ తెలియజేశారు,నోటీసులు తీసుకొని ఇవ్వనివారు డైరెక్ట్ గా రానివారు బిఎల్ఓ లకు మీ పత్రాలను వాట్సప్ చేసిన



తెలియజేసిన కూడా వాళ్లు తీసుకుని క్లియర్ చేస్తారు.కనుక బిఎల్ఎలకు సంప్రదించి కూడా మీ యొక్క ఓటును కాపాడు కోవచ్చు.అర్హత కలిగిన ప్రతి ఒక్కరు ఓటును కాపాడడమే బీజేపీ పార్టీ యొక్క లక్ష్యమని అన్నారు,కావున ప్రతి ఒక్కరు ఈ యొక్క అవకాశాన్ని వినియోగించుకోవాలి, అదేవిధంగా రానున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీలకు సంబంధించిన ఓటును కూడా నమోదు చేసుకోవాలని ఇంతకుముందు ఓటు హక్కు కలిగి ఉన్నవారు కూడా మళ్లీ అప్లై చేసుకోవాలని గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన ఓటు హక్కును ఫామ్ 18 ద్వారా ఆన్లైన్ ఆఫ్ లైన్ లో నమోదు చేసుకోవచని అన్నారు.అలాగే బిఎల్ఏలు ఈ స్పెషల్ డ్రైవ్ ప్రోగ్రాంలో తప్పకుండా పాల్గొనాలని మండల ఓటర్లకు సూచించారు.

# తాగునీటికి ప్రథమ ప్రాధాన్యత

**అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి**

**ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి వి.పి. గౌతం**



ఉమ్మడి మహబూబ్ నగర్ అక్టోబర్ 15 (మనం బ్యూరో) : ఎల్‌నినో ప్రభావంతో రానున్న రోజుల్లో వాతావరణ మార్పులు, వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశాల నేపథ్యంలో వాటిని ఎదుర్కొనేందుకు ముందస్తు చర్యలు తీసుకోవాలని ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ప్రత్యేక అధికారి, గృహ నిర్మాణ శాఖ ప్రత్యేక కార్యదర్శి వి.పి. గౌతం అన్నారు. గురువారం మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాల కలెక్టర్లు, వ్యవసాయ, నీటిపారుదల, విద్యుత్, భూగర్భ జలాలు, ఉద్యానవన, మిషన్ భగీరథ, తదితర శాఖల అధికారులతో ఎల్‌నినో ప్రభావాలు, పంటల పరిస్థితి, నీటి లభ్యత, విద్యుత్ సరఫరా, ముందస్తు కార్యాచరణ, ప్రత్యామ్నాయ ప్రణాళికలపై జిల్లాల వారీగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా గౌతం మాట్లాడుతూ... వర్షాకాలం ముగింపు దశకు చేరుకుంటున్న నేపథ్యంలో ఇప్పటివరకు నమోదైన వర్షపాతం, ఖరీఫ్ సాగు విస్తీర్ణం, పంటల పరిస్థితి, భూగర్భ జలమట్టాలను సమీక్షించి రానున్న అవసరాలకు అనుగుణంగా చేపట్టాల్సిన చర్యలను చర్చించారు. రైతులు రబీ సీజన్‌కు సిద్ధమవుతున్నందున నీటి లభ్యత, సాగునీటి పరిస్థితులపై వాస్తవాలను వారికి వివరించాలని సూచించారు. వేసవిలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు వచ్చే వేసవిలో మార్చి, ఏప్రిల్, మే నెలల్లో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా రూపొందించిన ప్రణాళికలను సమీక్షించారు. వ్యవసాయం, సాగునీటి అవసరాలకు అధికంగా నీటిని వినియోగిస్తే తాగునీటి సరఫరాపై ప్రభావం పడే అవకాశం ఉన్నందున తాగునీటికి ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. నీటి నిల్వలు, భూగర్భ జలాల పరిస్థితి, భవిష్యత్తు అవసరాలను అంచనా వేసి ప్రత్యామ్నాయ నీటి వనరులను గుర్తించాలని తెలిపారు. జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ... జూరాల ప్రాజెక్టులో ప్రస్తుత నీటి నిల్వలు, ఆయకట్టు పరిధిలో పంటల పరిస్థితి, సాగునీటి సరఫరా విషయంలో తగు చర్యలు తీసుకుంటున్నామన్నారు. వారాబందీ పద్ధతిలో నీటిని విడుదల చేస్తున్నామని, వానాకాలం పంటలకు ఐదు తడుల నీరు అవసరమని, రానున్న రోజుల్లో తాగునీటి సరఫరాకు ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉన్నందున, రబీ పంటలకు సాగునీరు అందించడం కష్టసాధ్యమని వివరించారు. జూరాల ఆయకట్టు పరిధిలో అక్రమంగా మోటార్ల ద్వారా నీటిని వినియోగించడాన్ని అరికట్టేందుకు రెవెన్యూ, నీటిపారుదల, పోలీసు శాఖలు సంయుక్తంగా చర్యలు తీసుకుంటాయన్నారు. వ్యవసాయ, ఉద్యానవన శాఖలు సమన్వయంతో పనిచేస్తూ తక్కువ నీటితో సాగు చేయగల ఆరుతడి, ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ఉద్యాన పంటలు, ఆయిల్‌పామ్ సాగుపై రైతులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు.

వీబీ–జీ రామ్ జీ పథకం కింద ఫామ్ పాండ్స్, సోక్ పిట్స్, తదితర నీటి సంరక్షణ పనులను చేపట్టినట్లు వివరించారు. ఈ సమావేశంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాల కలెక్టర్లు ఖుష్బూ గుప్తా, ఆదర్శ్ సురభి, సి.హెచ్. ప్రియాంక, అదనపు కలెక్టర్లు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్‌లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**గౌరీమాతకు పూజలు నిర్వహించిన అదనపు కలెక్టర్, జిల్లా అధికారులు**



ఉమ్మడి మహబూబ్ నగర్ అక్టోబర్ 15 (మనం బ్యూరో) : బతుకమ్మ పండుగను పురస్కరించుకుని గురువారం జోగులాంబ గద్వాల జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లో వివిధ శాఖల ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఆయా శాఖల మహిళా ఉద్యోగినులు, వారి కుటుంబ సభ్యులతో కలిసి హాజరై ఈ ఉత్సవంలో భాగస్వాములయ్యారు. అదనపు కలెక్టర్ నర్సింగారావు తదితరులు ఈ వేడుకల్లో పాల్గొని గౌరీమాతకు, రంగురంగుల పూలతో ఆకట్టుకునే రీతిలో ముస్తాబు చేసిన బతుకమ్మలకు సాంప్రదాయబద్ధంగా పూజలు చేశారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో ముఖ్యంగా రెవెన్యూ శాఖ వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా సంక్షేమ శాఖలు అందంగా అలంకరించిన బతుకమ్మలు కనువిందు చేస్తూ, పూల పండుగ ప్రాధాన్యతను చాటాయి. బతుకమ్మ గేయాలను ఆలపిస్తూ మహిళా ఉద్యోగులు, యువతులు, మహిళలు లయబద్ధంగా బతుకమ్మ ఆటలాడుతూ ఎంతో ఉత్సాహంగా సంబరాల్లో పాల్గొన్నారు. దాండియా, కోలాటాలతో బతుకమ్మ సంబురానికి వన్నె చేకూర్చారు. ఈ సందర్భంగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సందడి వాతావరణం నెలకొంది. కార్యాలయ పనివేళలు ముగిసినప్పటికీ ఉద్యోగినులు ఎవరూ ఇళ్లకు వెళ్లకుండా ఎంతో హుషారుగా ఈ ఉత్సవంలో పాల్గొని బతుకమ్మ వేడుక ఔన్నత్యాన్ని చాటారు. ఉత్తమ అలంకరణతో కూడిన బతుకమ్మలను ఎంపిక చేసి, బహుమతులు అందజేశారు. ఈ ఉత్సవాల్లో రెవెన్యూ సిబ్బంది, వివిధ శాఖల జిల్లా అధికారులు వారి సిబ్బంది, పెద్ద సంఖ్యలో మహిళా ఉద్యోగులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



# జర్నలిస్టులపై థర్డ్ డిగ్రీ ప్రయోగించిన పోలీసులను సస్పెండ్ చేయాలి

**టీఎంజేఎఫ్ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు జయశంకర్**



నాగర్ కర్నూల్ మనం న్యూస్ అక్టోబర్ 15 : కరీంనగర్ జిల్లా గంభీరావుపేటలో ఏక్ దమ్ న్యూస్ జర్నలిస్టులు సంపత్, ఎడిటర్ పొత్తూరి శేఖర్ పై ఎస్ఐ శ్రీకాంత్ దాడిని టీఎంజేఎఫ్ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు వంగూరి జయశంకర్ తీవ్రంగా ఖండించారు. వార్తలు రాశారనే కక్షతో నోటీసులు లేకుండా అరెస్ట్ చేసి బెల్టులతో కొట్టడం, బూటుకాళ్లతో తన్నడం దారుణమన్నారు. భారత రాజ్యాంగం ఆర్టికల్ 19(1)( ఏ) ప్రకారం జర్నలిస్టులకు వాక్ స్వాతంత్ర్యం, భావ ప్రకటన స్వేచ్ఛ ఉందని, దాన్ని కాలరాయడం ప్రజాస్వామ్యంపై దాడే అని అన్నారు. సీసీ ఫుటేజీ బయటపెట్టి స్వతంత్ర విచారణ జరపాలని, ఎస్ఐ శ్రీకాంత్ తో పాటు జర్నలిస్టులను చిత్రహింసలు పెట్టిన కానిస్టేబుల్స్ ను వెంటనే సస్పెండ్ చేసి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. బాధిత జర్నలిస్టులకు నాగర్ కర్నూల్ జిల్లా తరపున అండగా ఉంటామని, రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల నరేందర్. పోరాటానికి మద్దతు ఇస్తున్నామని గురువారం పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు.



# అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాల వేడుకలు

**బతుకమ్మలకు మహిళల ప్రత్యేక పూజలు**

**వెలుగు జిలుగుల నడుమ మహిళల నృత్యాలు. ఆటపాటలు**

**బాణసంచా వెలుగులతో ఆద్యాంతం ఉత్సాహం భరితం**

**పాల్గొన్న కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ జయలక్ష్మి**

ఉమ్మడి మహబూబ్ నగర్ అక్టోబర్ 15 (మనం బ్యూరో) : బతుకమ్మ వేడుకలు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబిస్తాయని జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. గద్వాల పురపాలక సంఘం ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం జిల్లా కేంద్రంలోని తేరు మైదానంలో నిర్వహించిన బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అంటాయి. యువతులు, మహిళలు సంప్రదాయ వస్త్రధారణతో 37 వార్డుల నుంచి పెద్ద ఎత్తున బతుకమ్మలతో తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బతుకమ్మ పాటలకు నృత్యాలు చేశారు. గద్వాల బాల భవన్ చిన్నారులు వివిధ వేషధారణలతో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. మెప్మా ఆధ్వర్యంలో మహిళా సంఘాల సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని సందడి చేశారు. ప్రతిభ చాటిన మహిళలకు ముఖ్య అతిథులు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, మున్సిపల్ చైర్ పర్సన్ జయలక్ష్మి, వైస్ చైర్మన్ శంకర్, కౌన్సిలర్లు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళలు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# జంతర్ మంతర్‌ను నిరసనల వేదికగా కొనసాగించాలి

**ఓటర్ల జాబితా సవరణల్లో అక్రమాలపై సీఈసీ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలి**

**అచ్చంపేటలో మీడియా సమావేశంలో ఎంపీ డాక్టర్ మల్లు రవి డిమాండ్**



అచ్చంపేట, అక్టోబర్ 15 (మనం న్యూస్): దేశ రాజధాని ఢిల్లీలో ప్రజాస్వామ్యబద్ధంగా నిరసనలు తెలిపేందుకు దశాబ్దాలుగా వేదికగా ఉన్న జంతర్ మంతర్‌ను అధికారిక నిరసన స్థలాల జాబితా నుంచి తొలగించడాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తోందని నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి అన్నారు. అదేవిధంగా ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియలో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలపై ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ బాధ్యత వహించి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. గురువారం అచ్చంపేట పట్టణంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రజా భవన్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ నందు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణతో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో ఎంపీ మల్లు రవి మాట్లాడారు.

**ప్రజాస్వామ్య నిరసనలకు జంతర్ మంతర్ కీలక వేదిక**

జంతర్ మంతర్ దశాబ్దాలుగా దేశంలోని వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, ప్రజాస్వామ్యవాదులు తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు, నిరసనలు వ్యక్తం చేసేందుకు ప్రధాన వేదికగా కొనసాగుతోందని ఎంపీ మల్లు రవి పేర్కొన్నారు. ప్రజల హక్కుల పరిరక్షణ, ప్రభుత్వ విధానాలపై నిరసన వ్యక్తం చేయడం ప్రజాస్వామ్యంలో అంతర్భాగమని అన్నారు. అలాంటి కీలకమైన నిరసన వేదికను అధికారిక నిరసన స్థలాల జాబితా నుంచి తొలగించడం ప్రజాస్వామ్య హక్కులను పరిమితం చేసే చర్యగా ప్రతిపక్షాలు భావిస్తున్నాయని తెలిపారు. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ కమిటీ సిఫార్సుల మేరకు జంతర్ మంతర్‌ను నిరసన వేదికల జాబితా నుంచి తొలగించడంపై ప్రతిపక్షాలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయని చెప్పారు. ప్రజలు తమ సమస్యలను శాంతియుతంగా తెలియజేసేందుకు, ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు అందుబాటులో ఉన్న వేదికలను పరిరక్షించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందన్నారు. ప్రజల గొంతుకను వినిపించే వేదికలను బలహీనపరిస్తే ప్రజాస్వామ్య వ్యవస్థకు నష్టం కలుగుతుందని పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై నిరసనలు తెలిపే హక్కును గౌరవించాలని, జంతర్ మంతర్‌ను యథావిధిగా నిరసన వేదికగా కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

**ఓటర్ల జాబితా సవరణల్లో అక్రమాలపై సమాధానం చెప్పాలి**

ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో పెద్ద ఎత్తున అక్రమాలు జరిగాయంటూ ప్రతిపక్షాలు వ్యక్తం చేస్తున్న ఆరోపణలపై ఎన్నికల సంఘం స్పష్టత ఇవ్వాలని ఎంపీ మల్లు రవి కోరారు. ఓటర్ల జాబితా ప్రజాస్వామ్యానికి పునాది వంటిదని, అర్హులైన ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించడం, ఓటర్ల జాబితాలో పారదర్శకతను పాటించడం ఎన్నికల సంఘం బాధ్యత అని అన్నారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియలో ఫారం-6 దరఖాస్తుల విషయంలో పక్షపాతంగా వ్యవహరించారనే ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో ఎన్నికల సంఘం సమగ్రంగా స్పందించాలని పేర్కొన్నారు. అర్హులైన ఓటర్లకు ఎలాంటి అన్యాయం జరగకుండా చూడాలని, ఓటర్ల జాబితా తయారీ, సవరణ ప్రక్రియలో పారదర్శకత పాటించాలని కోరారు. ఎన్నికల వ్యవస్థపై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత ఎన్నికల కమిషన్‌పై ఉందని తెలిపారు. ఓటర్ల జాబితా సవరణల్లో అక్రమాలు జరిగాయన్న ఆరోపణల నేపథ్యంలో ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ నైతిక బాధ్యత వహించి తన పదవికి రాజీనామా చేయాలని ఇండియా కూటమి, వివిధ ప్రతిపక్ష పార్టీల నాయకులు డిమాండ్ చేస్తున్నారని వెల్లడించారు.

**ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతిపక్షాల పోరాటం**

ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలకు తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా వ్యక్తం చేసే హక్కు ఉందని, ప్రజల ఓటు హక్కును కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎంపీ మల్లు రవి అన్నారు. నిరసన తెలిపే హక్కు, స్వేచ్ఛాయుత ఎన్నికలు, పారదర్శకమైన ఓటర్ల జాబితా ప్రజాస్వామ్యానికి కీలకమైన అంశాలని పేర్కొన్నారు. ప్రజల హక్కులకు భంగం కలగకుండా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, జంతర్ మంతర్‌ను నిరసన వేదికగా కొనసాగించాలని, ఎన్నికల ప్రక్రియపై వస్తున్న ఆరోపణలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం ప్రతిపక్షాలు తమ పోరాటాన్ని కొనసాగిస్తాయని స్పష్టం చేశారు. ఈ మీడియా సమావేశంలో అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేందర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నీటిని ఆదా-విద్యుత్‌ను పొదుపుగా వాడడం అందరి బాధ్యత

**సర్పంచ్ కామెల్ల రామస్వామి**



చారకొండ,అక్టోబర్15(మనం న్యూస్) : గ్రామ ప్రజలు నీటిని అవసరం మేరకే వాడుకుంటూ ఆధా చేయాలని విద్యుత్తును పొదుపుగా వినియోగించుకోవాలని సిరసనగండ్ల సర్పంచ్ కామెల్ల రామస్వామి అన్నారు.గురువారం సర్పంచ్ ప్రకటన ద్వారా తెలుపుతూ గ్రామ ప్రజలు ఎల్-న్టసో ప్రభావం వలన రాబోయే రోజుల్లో మరింత తీవ్రంగా వర్షపాతం తక్కువగా ఉండడంతో త్రాగునీటి కొరత ఏర్పడుతుందని కనుక గ్రామ ప్రజలందరూ బాధ్యతగా తీసుకొని నీటిని పొదుపుగా వాడుకుంటూ,అదేవిధంగా విద్యుత్తును అవసరం మేరకే వినియోగిస్తూ ఆదా చేసినట్లయితే మన గ్రామం కొంతమేరకు గ్రామ పాలనకు మేలు చేసిన వారం అవుతాం. కనుక నీటిని వృధా చేయకుండ నీటి లీకేజీలను ఇండ్లలోసరిచేసుకోవాలని,విద్యుత్ఉపయోగకర వస్తువులు లైట్లు ఫ్యాన్లు అవసరం మేరకే వాడుకొని ఆధా చేయాలని గ్రామ ప్రజలకు సూచించారు.మన గ్రామంలో పర్యావరణాన్ని కాపాడుకోవడం మన అందరి బాధ్యతని అందుకొరకు గ్రామ పరిసర ప్రాంతాలలో చెప్తాను బయటవేయకుండా మీ ఇంటి ఆవరణలో చెత్తబుట్ట ఉంచుకొని వాహనం వచ్చినప్పుడు వాహనంలో వేయాలని పేర్కొన్నారు.వేసవి కారణంగా మూగజీవులకు అడవిలో నీరు లేక ఇబ్బంది పడే పరిస్థితులు ఏర్పడుతున్నాయి కనుక రైతులు తమ బోరు దగ్గర నీటి తొట్టిలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.గ్రామ ప్రజా పాలనలో అభివృద్ధికి ప్రజలందరూ సహకారం ఎంతో అవసరమని, సమస్య రాకముందే మనమందరం అప్రమత్తమై పరిష్కార మార్గం చూద్దామని గ్రామప్రజలకు తెలియపరిచారు.

## భారత్ మాల రహదారిపై ప్రమాదం దురదృష్టకరం

**ప్రమాద ఘటనలో మృతుల కుటుంబాలకు సహకారం**

**ఇందువాసి గ్రామంలో అధికారుల విచారణ**

**జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**



ఉమ్మడి మహబూబ్ నగర్ అక్టోబర్ 15 (మనం బ్యూరో) : కర్ణాటకలోని యద్గిరి సమీపంలో భారత్ మాల రహదారిపై ఈనెల 10న. జరిగిన ప్రమాద ఘటన దురదృష్టకరమని జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. గట్టు మండలం ఇందువాసి గ్రామానికి చెందిన పలువురు కూలీలు బతుకు తెరువు నిమిత్తం ఈనెల 10న. ట్రాక్టర్ పై కర్ణాటక రాష్ట్రానికి తరలి వెళ్తుండగా భారత్ మాల రహదారిపై వీరి వాహనాన్ని టిప్పర్ ఢీకొన్న ఘటనలో ఇద్దరు వ్యక్తులు మృతి చెందగా, పలువురు గాయపడ్డ నేపథ్యంలో గురువారం పలువురు జిల్లా అధికారులు ఇందువాసి గ్రామంలో విచారణ చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. డిడబ్ల్యూఓ సునంద, జిల్లా మైనారిటీ అభివృద్ధి శాఖ అధికారి అక్బర్ బాషా, పౌర సరఫరాల శాఖ మేనేజర్ విమల, గట్టు తహసిల్దార్ విజయ్ కుమార్, మెడికల్ అధికారి రమేష్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, కుటుంబ పరిస్థితి పై విచారణ జరిపారన్నారు. ప్రమాద ఘటనలో మృతి చెందిన ఏసేపు, నాగన్న కుటుంబాలకు నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీమ్ ద్వారా ఆర్థిక సహకారం అందించడమే కాక వితంతు పెన్షన్లను మంజూరు చేసేందుకు కృషి చేస్తామన్నారు. ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ కోసం ప్రతిపాదనలు పంపించి ప్రభుత్వం నుంచి సహకారం అందేలా చూస్తామన్నారు. ఆయా కుటుంబ సభ్యుల పిల్లలకు ప్రభుత్వ రెసిడెన్షియల్ విద్యాలయాల్లో చేర్పించి అన్ని విధాల సహకరిస్తామన్నారు. రాయచూరులోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారి పరిస్థితి తెలుసుకొని, వారికి మెరుగైన వైద్య చికిత్స అందించేందుకు చర్యలు చేపట్టామన్నారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను పూర్తిస్థాయిలో వర్తింపజేసేందుకు తగు చర్యలు తీసుకుంటామన్నారు. మరణించిన వారి కుటుంబ సభ్యులకు ఫ్యామిలీ మెంబర్స్, కుల, ఆదాయ, తదితర అవసరమైన సర్టిఫికెట్లను సంబంధిత రెవెన్యూ అధికారులు త్వరితగతిన మంజూరు చేసేలా ఆదేశాలు జారీ చేశామన్నారు. ప్రమాద ఘటన పూర్తి నివేదికను ప్రభుత్వానికి పంపించి, బాధితులకు ప్రభుత్వం తరపున ఆదుకునేందుకు భరోసా ఇస్తున్నట్లు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

## హామీల అమలుపై శ్వేతపత్రం విడుదల చేయాలి

**బీఆర్ఎస్ యువనేత డాక్టర్ నాగం శశిధర్ రెడ్డి డిమాండ్**



నాగర్ కర్నూల్ మనం న్యూస్ అక్టోబర్ 15) : నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ యువనేత డాక్టర్ నాగం శశిధర్ రెడ్డి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలుపై శ్వేతపత్రం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచినా రెండు లక్షల ఉద్యోగాల హామీ పూర్తిగా అమలు కాలేదని విమర్శించారు. విద్యార్థినులకు స్కూటీలు, నిరుద్యోగ భృతి హామీలపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలన్నారు. తెలంగాణ అమరవీరుల కుటుంబాలకు నెలకు రూ.20 వేల సాయం హామీ ఏమైందని ప్రశ్నించారు. పెండింగ్ లో ఉన్న ఉద్యోగాల భర్తీని వెంటనే చేపట్టాలని, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలని కోరారు. రైతులకు సాగునీరు, విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని, ఇంటిగ్రేటెడ్ పాఠశాలను ప్రజలకు అందుబాటులో ఉన్న స్థలంలో నిర్మించాలని, ఆరోగ్యశ్రీ పథకాన్ని సమర్థంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు అభిమానులు పాల్గొన్నారు



# కార్యకర్త కుటుంబానికి అండగా.. ఆపదలో నీడగా

### గుండెకు అందిన ఓదార్పు..కంటికి చూపిన ఆత్మీయత

### కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి డా.సి లక్ష్మారెడ్డి

ఊర్కొండ, అక్టోబర్ 15 (మనం న్యూస్) : ఆపదలో ఆదుకునేదే నాయకత్వం.కన్నీటిని తుడిచేదే అసలైన బంధుత్వం.కార్యకర్తే పార్టీకి పునాది..ఆ పునాది కదిలితే నాయకుడు కదలాలి.అనే నానుడిని నిజం చేస్తూ మాజీ మంత్రివర్యులు,జడ్చర్ల మాజీ శాసనసభ్యులు డా.సి లక్ష్మారెడ్డి గురువారం మరోసారి తన పెద్ద మనసును చాటుకున్నారు.ఊర్కొండ మండలం తిమ్మన్నపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు,వార్డు సభ్యుడు గోరింక చిరంజీవి గోరింక లక్ష్మయ్య ఇటీవల దివంగతులైన విషయం తెలుసుకుని,దశదిన కర్మ సందర్భంగా స్వయంగా వారి ఇంటికి తరలివెళ్లారు.మాటలతో కాదు.చేతలతో చూపిన ఆత్మీయత పూలమాలతో నివాళి.పలకరింపుతో ఓదార్పు,దివంగత గోరింక లక్ష్మయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి,అశ్రునయనాలతో ఉన్న కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.బాధలో భాగం పంచుకుంటే బరువు తగ్గుతుంది.కష్టంలో భుజం తడితే కొండంత బలం వస్తుంది.అని నిరూపించారు.అనంతరం అదే గ్రామానికి చెందిన భాషమోని శ్యామ్ గత వారం కరెంట్ షాక్ తో అకాల మరణం చెందగాఆ కుటుంబాన్ని కూడా పరామర్శించి,వారి చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారుకార్యకర్త కంట కన్నీరు తుడిచే నాయకుడు.కష్టకాలంలో కుటుంబానికి అండగా నిలిచే నేత పదవులు వస్తాయి పోతాయి.కానీ మనిషికి మనిషి ఇచ్చే ఓదార్పు చిరకాలం నిలుస్తుందని డా.లక్ష్మారెడ్డి మరోసారి చాటిచెప్పారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర,జిల్లా, మండల నాయకులు,ప్రజాప్రతినిధులు,మాజీ ప్రజాప్రతినిధులు,ఊర్కొండ మండలంలోని వివిధ గ్రామాల బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, యువజన,సోషల్ మీడియా నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..



# డ్రంకన్ డ్రైవ్ కేసులో రెండు రోజుల జైలు, రూ.17వ వేల జరిమానా

నాగర్ కర్నూల్ మన న్యూస్ అక్టోబర్ 15 : నాగర్ కర్నూల్ పట్టణానికి చెందిన అచ్యుతా చారి డ్రంకన్ డ్రైవ్‌లో పట్టుబడ్డారు. ఈ కేసులో నిందితుడు అచ్యుతా చారికి రెండు రోజుల జైలు శిక్షతో పాటు రూ.1,700 జరిమానా విధిస్తూ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ రామ్ గోపాల్ తీర్పు ఇచ్చారు. ఈ విషయాన్ని నాగర్ కర్నూల్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జి. వెంకట్ రెడ్డి తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.



# అన్నదాతల ఆర్తనాదాలు.. కరెంటు కోతలతో విలవిల

### ప్రభుత్వ..దిష్టిబొమ్మ దహనం



ఊర్కొండ అక్టోబర్ 15(మనం న్యూస్) : విత్తనం వేసి నిలువెల్లా చెమట ధారబోసి,జగతికి అన్నం పెట్టే అన్నదాత నేడు అగచాట్ల పాలవుతున్నాడు.స్థానిక మండల పరిధిలోని గురువారం మాధారం గ్రామ సబ్ స్టేషన్ ఆవరణంలో ఊర్కొండ మండల టిఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు ధ్యాప వీరారెడ్డి ఆధ్వర్యంలో మహా ధర్నా నిర్వహించి,కరెంటు కోతలపై వినూత్న నిరసన తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఆకాశం వైపు చూసి వర్షం కోసం తపించిన రైతు,నేడు కరెంటు స్తంభం వైపు చూసి కన్నీరు మున్నీరవుతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు.

#### పల్లెల్లో కరెంటు కోతలు..అన్నదాతల ఆకలి మంటలు

ఉపన్యాసాల కోటలు దాటుతున్నా విద్యుత్తు మాత్రం పొలం గట్లు దాటడం లేదు!పగలు లేదు,రాత్రి లేదు.కరెంటు ఎప్పుడు వస్తుందో తెలియదు,ఎప్పుడు పోతుందో అర్థం కాదు.చేతికి అందిన పంట కళ్ళముందే ఎండిపోతుంటే,మోటార్లు నడవక,బావుల్లో నీరున్నా పొలాలకు పారక రైతన్న గుండె చెరువవుతోందని గళమెత్తారు.రాత్రిపూట ఎప్పుడో ఇచ్చే కరెంటు కోసం రెండు,మూడు గంటల వేళ పాములు,తేళ్లకు జడియక ప్రాణాలను పణంగా పెట్టి పొలం గట్ల వెంబడి తిరుగుతున్న అన్నదాతల ఆవేదన పాలకుల ఏసీ గదులకు తాకడం లేదా? అని ప్రశ్నించారు.

#### ఇది సాంకేతిక లోపమా?పాలకుల నైతిక లోపమా?

ఓట్ల వేళ ఉచిత విద్యుత్ అంటూ ఊదరగొట్టిన పాలకులు,తీరా గద్దెనెక్కాక కరెంటు కోతలతో రైతన్నను కోలుకోలేని దెబ్బతీస్తున్నారని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.ప్రకటనల్లో నిరంతర విద్యుత్ అని డప్పు కొట్టుకున్న ప్రభుత్వం,క్షేత్రస్థాయి-ంలో కటిక చీకట్లను మిగులుస్తోందని విమర్శించారు.పంట పండకపోతే నష్టపరిహారం లేదు,అప్పుల బాధకు అంతం లేదు.అన్నం పెట్టే హస్తమే ఆగచాట్లు పడి అల్లాడిపోతుంటే ఈ సమాజం ఏ వైపు సాగుతుందో అర్థం కానీ ప్రశ్నార్థకమేనని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా ప్రభుత్వం తన మొద్దు నిద్ర వీడాలి.కాగితాల్లో కాకుండా పొలంలో కరెంటు పారించాలి.అన్నదాత అలిగితే ఆకలి రాజ్యం ఏర్పడుతుందని,జగతిని శాసించే పాలకులకు కాలమే బుద్ధి చెబుతుందని హెచ్చరించారు. తక్షణమే నిరంతర,నాణ్యమైన విద్యుత్ అందిం చి రైతన్నను ఆదుకోవాలని,లేదంటే ప్రజాగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ రైతులు పరిసర ప్రాంత రైతులు పాల్గొన్నారు.



# బీసీల సమస్యల పరిష్కారానికి రాజ్యాధికారమే మార్గం

### ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న



నాగర్ కర్నూల్( మనం న్యూస్ అక్టోబర్ 15) : బీసీల సమస్యల పరిష్కారానికి రాజ్యాధికారమే మార్గమని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే కోటి ఎకరాల భూమి పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రానికి పాదయాత్రగా చేరుకున్న ఆయన, అంబేద్కర్ చౌరస్తా వద్ద నిర్వహించిన కార్నర్ సమావేశంలో మాట్లాడారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామన్న కాంగ్రెస్ హామీతోనే ఓట్లు వేశామని, కానీ బీఆర్ఎస్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను 33 శాతం నుంచి 23 శాతానికి తగ్గించిందని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం 19 శాతానికి తగ్గించిందని ఆరోపించారు. బీసీలకు 60 శాతం వాటా, ఎస్సీ, ఎస్టీలతో కలిపి 90 శాతం వాటా దక్కాలని, బీసీలు అధికారంలోకి వస్తేనే న్యాయం జరుగుతుందని అన్నారు. బీసీల కోసం రూ.20 వేల కోట్లు ఖర్చు చేశామని ప్రభుత్వం చెబుతోందని, కానీ ఎక్కడ ఖర్చు చేశారో చూపడం లేదని విమర్శించారు. బీసీ విద్యార్థుల ఫీజుల కోసం కేటాయించిన రూ.1,600 కోట్లు, చేనేత, కల్లుగీత కార్మికులు, కల్యాణలక్ష్మి నిధులు దారి మళ్లించారని ఆరోపించారు. తనపై మూడుసార్లు హత్యాయత్నం జరిగిందని తెలిపిన మల్లన్న, బీసీలంతా ఐక్యంగా ఉండాలని, అప్పుడే న్యాయం సాధ్యమని పిలుపునిచ్చారు.

# బొజ్జ గణపయ్యకు బురద స్నానమాయే..భక్తుల గుండెల్లో ఆరాటమాయే!

ఊరుకొండ అక్టోబర్ 15 (మనం న్యూస్) : స్థానిక మండల పరిధిలోని రామ్ రెడ్డి పల్లి గ్రామపంచాయతీలో ని గురువారం గ్రామ సమీపాన ఉన్న చెరువులో ఎల్ నినో తీవ్ర ప్రభావం వల్ల సగం మునిగిన లంబోదరుడు.ఆకాశం ఎక్కిరింతలు..ధరణి సిగ్గుచింతలు అన్నట్లుగా సాగుతుంది కాలం.ఎండలు మండిపాయె.చెరువులు ఎండిపాయె,భీకరమైన ఎండలకు ఊరి చెరువులన్నీ అడుగంటిపోయి-ంనయి.వానదేవుడు కన్ను తెరువకపాయె,కుంటలల్లా నీళ్లు సుక్కలేకపాయె.నవరాత్రులు నానా హంగామా చేసి,లడ్డూ ప్రసాదాలు నైవేద్యం పెట్టి,డోలు బాజాలతో గణపయ్యను సాగనంపడానికి వస్తే..ఊరి కుంటలల్లా మోకాళ్ల లోతు నీళ్లు కూడా లేవు.సగం మునిగి.సగమే తేలి,నిలువెత్తు విగ్రహామై నిలబడ్డ వినాయకుడు.నీళ్ల లేక సగం మునిగి,సగం బయటకే కనిపిస్తుంటే భక్తుల మనసు చెరువైంది.బురద గుంటల్లో బొజ్జ గణపయ్యను వదలలేక,అటు ఇంటికి తీసుకుపోలేక జనాలు దిక్కులు చూస్తున్నారు. "ఏటా ఘనంగా సాగనంపేటోళ్లం,ఈసారి ఇలా సగం నీళ్లల్లో సామిని సూడాల్సి వస్తుందని అనుకోలేదు"అని ఊరి పెద్దలు బాధలు,గాధలు పెట్టుకుంటున్నారు.ప్రకృతి కోపానికి ప్రతీకగా మారిన ఈ దృశ్యం.వానలు పడాలని,ఊరు వాడ సుభిక్షంగా ఉండాలని ఆ దేవుడినే వేడుకునేలా చేస్తోంది.విఘ్నాలు తొలగించే వినాయకుడే. ఈసారి నీటి విఘ్నంతో సగం మునిగి సగమే మిగిలాడు,ఇప్పుడే ఇలా ఉంటే,ఇంకా రాబోయే రోజుల్లో ఎలాంటి తీవ్ర పరిణామాలు ఎదు-ర్కోవాల్సి వస్తుందని,జనాల మధ్యలో జోరు చర్చ కొనసాగుతుంది.





# తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ



### జిల్లా సంక్షేమ అధికారిణి సుధారాణి

వనపర్తి, అక్టోబర్ 16 (మనం ప్రతినిధి) : ఈ సందర్భంగా సుధారాణి మాట్లాడుతూ... బతుకమ్మ అనేది కేవలం పూల పండుగ మాత్రమే కాదు, ఇది తెలంగాణ జీవన విధానమన్నారు. తంగేడు, గునుగు, బంతి, చామంతి లాంటి ఔషధ గుణాలున్న పూలతో బతుకమ్మను పేర్చడం వెనుక ప్రకృతిని, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలనే గొప్ప సందేశం దాగి ఉందన్నారు. తొమ్మిది రోజుల పాటు ఆడబిడ్డలందరూ ఒకచోట చేరి, బతుకమ్మ పాటలు పాడుతూ, ఆటపాటలతో సంతోషంగా గడపడం ఈ పండుగ ప్రత్యేకత అన్నారు. ఇలాంటి వేడుకలు మహిళల మధ్య ఐక్యతను, పరస్పర ఆత్మీయతను, సోదరభావాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. మన సంస్కృతి, సంప్రదాయాలను, తెలంగాణ ఆడబిడ్డల గొప్పతనాన్ని భావితరాలకు అందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. పండుగలను సమష్టిగా, సంతోషంగా జరుపుకోవడం ద్వారా సామాజిక ఐక్యత మరింత పెరుగుతుందన్నారు. అనంతరం మహిళా, శిశు సంక్షేమ శాఖ సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు రంగురంగుల పూలతో అందంగా బతుకమ్మలను పేర్చి, వాటి చుట్టూ చేరి బతుకమ్మ పాటలు పాడుతూ సంప్రదాయ నృత్యాలు చేశారు. మహిళల కేరింతలు, బతుకమ్మ పాటలతో ఐడీఓసీ ప్రాంగణం మొత్తం పండుగ వాతావరణం సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల అధికారి సీతారాం, మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారులు, సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# వాటర్ ట్యాంక్ కిందే బతుకుబండి!

**గాలివానకు గజగజ.. ఎండకు విలవిల..**

**నిలువ నీడ కోసం నిరుపేద కుటుంబం ఎదురుచూపులు**

**ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి ఆదుకోవాలని బానోతు రవి దంపతుల వేడుకోలు**

బీబీనగర్, అక్టోబర్ 15 (మనం న్యూస్): రెక్కాడితే గానీ డొక్కాడని బతుకులు.. కష్టపడి పనిచేస్తేనే కుటుంబానికి పూట గడిచే పరిస్థితి.. అలాంటి నిరుపేద కుటుంబానికి కనీసం తలదాచుకునేందుకు ఓ గూడు కూడా కరువైంది. సొంతింటి కల కంటూ.. ప్రకృతి ప్రకోపానికి వణుకుతూ.. కన్నీళ్లను దిగమింగుకుంటూ కాలం వెళ్లదీస్తున్న ఆ కుటుంబం దీనగాథ హృదయాలను కలచివేస్తోంది. బీబీనగర్ మండలం రామునిగుండ్ల తండాకు చెందిన బానోతు రవి



కుటుంబం వాటర్ ట్యాంక్ కింద ఏర్పాటు చేసుకున్న పూరి గుడిసెలో నివసిస్తూ నిత్యం నరకయాతన అనుభవిస్తోంది.

**గాలివాన వస్తే భయం.. ఎండ వస్తే నిప్పుల కొలిమి!**

వానొస్తే ఎక్కడ తలదాచుకోవాలో తెలియని దుస్థితి.. గాలి వీస్తే గుడిసె ఎగిరిపోతుందేమోనన్న ఆందోళన.. ఎండ మండితే ఆ వేడిని తట్టుకోలేని పరిస్థితి.. ఇలా ప్రకృతిలో వచ్చే ప్రతి మార్పు ఆ కుటుంబానికి ఓ పరీక్షగా మారింది. పేదరికం ఒకవైపు, నిలువ నీడలేని జీవితం మరోవైపు వారిని తీవ్రంగా కుంగదీస్తున్నాయి. అందరూ తమ కుటుంబాలతో సొంతింట్లో సేదతీరుతుంటే.. రవి కుటుంబం మాత్రం ఎప్పుడు ఏ కష్టం ముంచుకొస్తుందోనన్న భయంతో రోజులు గడుపుతోంది. ఇల్లు అనేది కేవలం నాలుగు గోడలు, పైకప్పు మాత్రమే కాదు.. కుటుంబానికి భద్రత, పిల్లలకు భవిష్యత్తుపై భరోసా, మనిషికి ఆత్మగౌరవం. కానీ బానోతు రవి కుటుంబానికి ఆ కనీస భరోసా కూడా లేకుండా పోయింది. వాతావరణం అనుకూలంగా ఉంటేనే కాస్త ప్రశాంతంగా ఉండగలిగే పరిస్థితి. ప్రతికూల పరిస్థితులు ఎదురైతే వారి అవస్థలు వర్ణనాతీతం. కష్టపడి బతుకుతున్నా సొంత గూడు సమకూర్చుకోలేని నిరుపేదరికం ఆ కుటుంబాన్ని వెంటాడుతోంది.

**ఇందిరమ్మ ఇల్లే తమకు అండ..!**

నిరుపేదలకు సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంపై బానోతు రవి దంపతులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. తమ దీనస్థితిని గుర్తించి ప్రభుత్వం తమకు కూడా ఓ ఇల్లు మంజూరు చేస్తే జీవితంలో కొంతైనా భరోసా లభిస్తుందని ఆశగా ఎదురుచూస్తున్నారు.